


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 116 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 05-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## గంజాయి బ్యాచ్‌కు వైఎస్ జగన్ అండదండలా?


### జగన్‌ను చూసి జాలిపడటం తప్ప ఇంకేం చేయలేం

జగన్ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు: రఘురామకృష్ణరాజు

గంజాయి బ్యాచ్ ను కలవడమేంటని జగన్ కు రఘురామ ప్రశ్న

పోలీసులపై హత్యాయత్నం చేసినవారికి జగన్ అండదండలా? అని మండిపాటు

నన్ను కస్టడీలో కొట్టించింది జగనే అంటూ తీవ్ర వ్యాఖ్యలు



ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మిగతా 2లో

## అమరావతి తప్ప సీమ, ఉత్తరాంధ్ర పట్టడం లేదు

### వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ 'బాబు'

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా వంచించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారని మాజీ డిప్యూటీ సీఎం ఎస్‌బీ అంజద్‌బాషా ధ్వజమెత్తారు.

కాళ్లు కడిగి కన్యాదానం చేసిన మామ ఎన్టీ రామారావు స్థాపించిన పార్టీ, ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకుని ఆయనకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు నేడు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసగించారని విమర్శించారు.



కడప : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా వంచించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మిగతా 2లో

## నా పేరు కవిత... నేనెప్పుడూ ప్రజలపక్షమే



- రాష్ట్రం నుంచి ప్రపంచ స్థాయి సాహిత్యం రావాలి
- పాలకులు ఎవరున్నా ప్రశ్నించాల్సిందే: ఎమ్మెల్సీ కవిత
- తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో యువకవుల సమ్మేళనం
- తెలంగాణ నుంచి ప్రపంచ స్థాయి సాహిత్యం రావాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆకాంక్షించారు. మిగతా 2లో

## వారి త్యాగాలకు అవమానం

రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని పెద్దన్నగా పొగడ్తలో ముంచేసి, గల్లీకి వచ్చి తరువాత అడ్డగోలు విమర్శలు చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
తెలంగాణ ప్రజల ఆశలను, బీఆర్ఎస్, కాంగ్రెస్ వమ్ము చేశాయని, తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.
అప్పలు ఊబిలో ఉన్న రాష్ట్రం ధనిక రాష్ట్రంగా మారడం తథ్యమన్నారు.



రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని పెద్దన్నగా పొగడ్తలో ముంచేసి, గల్లీకి వచ్చి తరువాత అడ్డగోలు విమర్శలు చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల ఆశలను, బీఆర్ఎస్, కాంగ్రెస్?వమ్ము చేశాయని, తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. మిగతా 2లో

## 2047 నాటికి ప్రపంచంలోనే నంబర్ 1గా తెలంగాణ

సన్న బియ్యం ఓ ట్రెండ్ సెట్టర్..

పెట్టుబడులకు గమ్యస్థానంగా రాష్ట్రం..

పదేళ్లలో ట్రిలియన్ ఎకానమీ.. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ: రేవంత్

ముఖ్యఅతిథిగా హాజరైన జపాన్ కితాక్యూషు నగర మేయర్ టకేచి

కవులు, కళాకారులకు రూ.కోటి చొప్పున పురస్కారం

స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణ అగ్రభాగాన నిలువనుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

తెలంగాణ రైజింగ్-2047 నినాదంతో పదేళ్లలో రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్ది, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.

దేశంలోనే గాక ప్రపంచంలోనే తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు.

పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించే ప్రయత్నంలో ప్రజలు కలిసిరావాలని పిలుపునిచ్చారు.

'రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. కట్టు బానిసత్వాన్ని తెలంగాణ సమాజం సహించదు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం

రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం.

కేవలం 8 నెలల్లో 25,35,964 మందికి రూ.20,617 కోట్లు మాఫీ చేశాం.

**ఆ దిశగా ప్రణాళికలకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన**

**ప్రజా ఆలోచనలే ఆచరణగా ప్రజా ప్రభుత్వం ముందుకు..**

**రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం.**

**పదేళ్లలో నాశనమైన వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దుతున్నాం**

**అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం**




హైదరాబాద్: స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణ అగ్రభాగాన నిలువనుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మిగతా 2లో

## కవితపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?



- పార్టీ కి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు.
- కవిత మాటల పైన ఇప్పటివరకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు స్పందించలేదని, దెయ్యాలు, కోవర్టుల గురించి నోరు మెదపడం లేదని అన్నారు.

పార్టీ కి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. మిగతా 2లో

## పోలండ్ అధ్యక్షుడిగా కరోల్ ఎన్నిక




పోలండ్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో కన్జర్వేటివ్ లా అండ్ జస్టిస్ పార్టీకి చెందిన కరోల్ నవ్‌రొకి(42) ఎన్నికయ్యారు.

వార్సా: పోలండ్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో కన్జర్వేటివ్ లా అండ్ జస్టిస్ పార్టీకి చెందిన కరోల్ నవ్‌రొకి(42) ఎన్నికయ్యారు. అత్యంత ఉత్కంఠగా సాగిన పోరులో నౌరొకికి 50.89% శాతం ఓట్లు రాగా, ప్రత్యర్థి, వార్సా మేయర్ రఫాల్ ట్రస్ కోవ్‌స్కీకి మిగతా 2లో

## నైజీరియాలో జలవిలయం.. 700 మంది మృతి..!

ఆఫ్రికా దేశం నైజీరియా ను భారీ వర్షాలు ముంచెత్తాయి.

ఈ వర్షాల కారణంగా సంభవించిన వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి.



ఆఫ్రికా దేశం నైజీరియా ను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ వర్షాల కారణంగా సంభవించిన వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. నైగర్ రాష్ట్రంలోని మోక్వా పట్టణంలో భారీ వరదలతో మరణించినవారి సంఖ్య మిగతా 2లో

## ఎవరికైనా ఇలాగే భూములు ఇస్తారా



- ఉర్సా భూములపై కూటమి సర్కార్ కు గుడివాడ అమర్నాథ్ సవాల్
- ఉర్సా భూముల వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమేనా అని ప్రశ్నించిన గుడివాడ అమర్‌నాథ్
- ప్రభుత్వ జీవో లేకుండా లోకేశ్ దీనిపై మాట్లాడటమేమిటని అమర్‌నాథ్ నిలదీత
- ఎవరికైనా ఇలాగే భూములు ఇస్తారా అని ప్రశ్నించిన అమర్‌నాథ్ మిగతా 2లో

## మంగళగిరిలో త్వరలోనే రెండో దశ ఇళ్ల పట్టాల పంపిణీ

### ఉండవల్లి నివాసంలో అధికారులతో మంత్రి నారా లోకేశ్ సమావేశం

ఏడాది కాలంలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

భూగర్భ డ్రైనేజీ, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టులకు నిధుల సమీకరణపై చర్చ

పీఎం సూర్య ఘర్ పథకం అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్న లోకేశ్

మంగళగిరి నియోజకవకర్గంలో త్వరితగతిన రెండో దశ ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు.

మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఏడాది కాలంలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేశ్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.

మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి మొదటి విడతగా సుమారు 3 వేల మందికి శాశ్వత పట్టాలు అందజేయడం జరిగింది.

రెండో విడతలో 2,500 ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

మంగళగిరి నియోజకవకర్గంలో త్వరితగతిన రెండో దశ ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఏడాది కాలంలో చేపట్టిన అనేక అభివృద్ధి మిగతా 2లో



## రేషన్ వాహనాల రద్దు.. ప్రజలకు మరో వెన్నుపోటు



- సమావేశంలో మాట్లాడుతున్న కారుమూరి
- చౌక దుకాణాల వద్ద జనం పడిగాపులు
- క్యూలో నిల్చోలేక ప్రాణాలు కోల్పోతున్న వృద్ధులు
- ప్రజలకు ఏది బాగున్నా.. చంద్రబాబుకు నచ్చడం లేదు మిగతా 2లో

అఖండ భూమి
గురువారం 05-06-2025

# వెన్నుపోటు దినం నిరసన మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** మోసపూరితమైన హామీలతో వెన్నుపోటు పొడిచి నేటికీ ఏడాది వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చి వారిని వెన్నుపోటు పొడిచి నేటికీ ఏడాది అవుతుందని వైసిపి బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ డిప్యూటీ స్పీకర్ పీఏసీ సభ్యులు కోన రఘుపతి ఆరోపించారు. వెన్నుపోటు దినం సందర్భంగా బుధవారం బాపట్ల లోన్భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమలు చేయడం సాధ్యం కానీ హామీలు ఇచ్చి అన్ని వర్గాల వారిని మోసం చేసిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ది అన్నారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తికి ఈ హామీలు అమలు చేయగలమా అని కనీస ఆలోచన లేకుండా ప్రజలను మోసం చేయటానికి, గద్దెని ఎక్కటానికి హామీలు ఇచ్చి ఆశపెట్టి, భ్రమ పెట్టి, మభ్యపెట్టి నిట్ట నిలువున మోసం చేశారన్నారు. దీనిపై తాము ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ప్రతి నియోజకవర్గంలో వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తాము ఈ నిరసనకు పిలుపునిచ్చామన్నారు. వైసీపీ పార్టీ కి పోరాటాలు కొత్తమీ కాదన్నారూ. మా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక పెద్ద పోరాట యోధుడని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పోరాటాలు చేయడానికి, ప్రజల



తరఫున నిలదీయటానికి తామెప్పుడు ముందు ఉంటామన్నారు అడిగితే రెడ్ బుక్ అంట రెడ్ బుక్ కు ఎవరు భయపడేవారు లేరు ఇక్కడ రెడ్ బుక్ అంటూ దొంగ అరెస్టులు ఆపకపోతే మమ్మల్ని ఎవరు పిలవాల్సిన పనిలేదు, మా నాయకులతో మేమే మీ జైళ్ళు నింపుతాం అంతకన్నా జరిగేదేమీ లేదు, మీరు చేయగలిగింది ఏమీ లేదు మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు ఈ సందర్భంగా వైసీపీ పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆపార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా తీర్పు గత పాలకుల వెన్నులో వణుకు పుట్టించిన రోజు



డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** ఇది ప్రజా తీర్పు గత పాలకుల వెన్నులో వణుకు పుట్టించిన రోజు యువత దగ్గర నుంచి మహిళల వరకు రైతుల దగ్గర నుంచి కుల వృత్తిదారుల వరకు ఓసీ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీల దగ్గర నుంచి 5 కోట్ల ప్రజల వరకూ విధ్వంసకారుడు వద్దు విజనరీ లీడర్ నేతృత్వంలో కూటమి పరిపాలన కావాలంటూ వెన్నుపోటు దారుడిపై జనం తిరుగుబాటే ఈ ప్రజా తీర్పు దినం విధ్వంసకారుడి వెన్నులో వణుకు పుట్టించినరోజు ఈ రోజు ప్రజలు చారిత్రక తీర్పునిచ్చిన రోజుని వెన్నుపోటు దినం అని నామకరణం చేసారంటే వైసీపీ తన ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోవటానికి సిద్ధంగా లేదు అని అర్థం అవుతుంది ఎవరు వెన్నుపోటు పొడిచారు?? ప్రజలా?? అని నేను ఈ సందర్భంగా వాళ్ళను అడుగుతున్నాను అని డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ప్రశ్నించారు ప్రజలు ప్రతి విషయం గమనిస్తున్నారు అని గుర్తుచేస్తున్నాను. మెగా డీఎస్సీ అని గత ప్రభుత్వం చెబితే ఆ మాటలు నమ్మి అప్పు చేసి మరీ డీఎస్సీ కోచింగ్ తీసుకున్నారు ఉపాధ్యాయ అభ్యర్థులు కానీ ఐదేళ్ల పాటు ఒక్క టీచర్ ను కూడా నియమించలేదు. ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా యువతను మోసం చేశారు. అందుకే ఆ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేస్తూ రాష్ట్ర యువత ఇచ్చిన ప్రజాతీర్పు దినం నేడు క్రిందటి ఏడాది ఇదే రోజు(జూన్ 4వ తేదీ)న 2024 ఏపీ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజలు 175 అసెంబ్లీ సీట్లకు గాను 164 సీట్లలో 25 పార్లమెంట్ సీట్లకు గాను 21 సీట్లలో కూటమిని గెలిపించి. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యం తమకు కావాలని చెప్పిన ప్రజలకు తెలుగుదేశం పార్టీ తరుపున ధన్యవాదాలు తెలుపుచున్నాము. తమకు తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు కావాలంటూ ఏపీ రాష్ట్ర ప్రజలు కూటమిని గెలిపించుకున్న రోజు ఇది. ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మభ్యపెట్టి, అధికారం రాగానే వారిని ఘోరంగా మోసం చేసిన వారిని ప్రజలు తమ ఓటుతో తరిమికొట్టిన రోజు తమపై అపారమైన నమ్మకంతో చారిత్రాత్మక విజయాన్ని అందించిన ప్రజలకు మరొక్కసారి ధన్యవాదాలు తెలుపుతోంది తెలుగుదేశం పార్టీ. ప్రజలకు గత ప్రభుత్వం వెన్ను పోటు పొడిచారు కాబట్టే మేము కూటమి గెలిపించి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకున్నాం. మళ్ళీ ఈసారి కూడా చంద్రబాబునే గెలిపిస్తాం.ప్రజాస్వామ్యం గెలిచిన రోజు..రాక్షస పాలకుల కబంధ హస్తాల నుంచి రాష్ట్రాన్ని రక్షించిన రోజు నియంత పాలకుల కొమ్ములు విరిచిన రోజు జూన్ 4 ప్రజాతీర్పు దినం బాపట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపే నాయకుడు, పసుపు జెండాను తన భుజస్కాందాలపై మోస్తూ ప్రజా సేవే తన ఏకైక జీవిత లక్ష్యమని బహిరంగంగా ప్రకటించిన నిశ్వార్థ ప్రజా సేవకుడు, మా నాయకుడు స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్రజా తీర్పు దినం శుభాకాంక్షలు, అభినందనలను డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు తెలియజేశారు

# బెల్లంపల్లి పట్టణ ప్రజలను అనారోగ్యానికి గురిచేస్తున్న మున్సిపల్,సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి

## టీడీపీ పట్టణ అధ్యక్షులు టీ.మణి రాంసింగ్

**బెల్లంపల్లి జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఉన్న మున్సిపాలిటీలోని 34 వార్డులకు కొమరం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ దగ్గరలో ఉన్న వడ ప్రాజెక్టు నుండి నిత్యం బెల్లంపల్లికి త్రాగునీటి సరఫరా చేస్తున్నారు.గతంలో ఈనీటి వలన కాళ్ల నొప్పులు,ఒంటి నొప్పులు,కీళ్ల నొప్పులు వస్తున్నాయని ప్రజలు అనారోగ్యానికి గురై హాస్పటల్ల చుట్టూ తిరుగుతున్నారని నెల ప్రాజెక్టు నీటిని ఆపి దగ్గర్లో ఉన్న మంచిర్యాల గోదావరి నీటిని గతంలో సరఫరా చేసిన విధంగా మళ్లీ త్రాగుటకు మంచినీటిని సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్ కు జిల్లా కలెక్టర్ కు స్థానిక ఎమ్మెల్యే కు కూడా ఎన్నోసార్లు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగింది.ఆయన వడ ప్రాజెక్టు నుంచి తాగుటకు స్వచ్ఛమైన పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయడం ప్రక్కన పెట్టి అపరిశుభ్రమైనటువంటి పాకురు పట్టినటువంటి,ఫిల్టర్ చేయనటువంటి,నీటిని 30,31వ వార్డు ప్రజలకు పట్టణ ప్రజలకు ఇటువంటి నీటిని సరఫరా చేసి ప్రజల యొక్క ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నా మున్సిపల్ కమిషనర్ పై అలాగే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వర్షాకాలం ముందే వస్తున్న సందర్భంగా సీజనల్ వ్యాధులు టైఫాయిడ్,మలేరియా,డెంగు,కరోనా లాంటి వ్యాధులు మళ్లీ వ్యాపిస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ కూడా ప్రజల యొక్క ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకొని సంబంధిత అధికారులు కూడా వార్డులలో తడి పొడి చెత్తను కూడా రోజువారీగా తీసుకుపోయేలాగా చూడాలని బెల్లంపల్లిలో ఉన్నటువంటి వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ తో ఎప్పటికీ అప్పుడు సుద్ధిచేసి ప్రజలు అనారోగ్య పాలు కాకుండా త్రాగుటకు స్వచ్ఛమైన పరిశు




భ్రమైనటువంటి నీటిని అందించే విధంగా ఆదేశాలు జారీచేయాలి,వడ ప్రాజెక్టు నుండి వస్తున్నటువంటి పాకురు పట్టిన పచ్చని నీటిని వాటర్ బాటిల్లలో నీటి డ్రమ్ములో నిలువ చేసి పత్రికాముఖంగ తెలియజేస్తున్నామన్నారు.జిల్లా కలెక్టర్ మళ్ళీ ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా ఆదేశాలు జారీ చేయాలని బెల్లంపల్లి పట్టణములోని మున్సిపాలిటీలో ప్రతి వార్డులో దోమల మందు కొట్టించాలని బ్లీచింగ్ పౌడర్ కూడా నీరు నిలువ ఉన్న చోట పాకురు పట్టిన చోట బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని స్థానిక ఎమ్మెల్యే కూడా చొరవ చూపాలని లేనియెడల మున్సిపల్ కార్యాలయం ముందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పట్టణ అధ్యక్షుడు టి.మణిరామ్ సింగ్,ఉపాధ్యక్షులు బుల్లు మల్లయ్య,ప్రధాన కార్యదర్శి ఓ.జీవరత్నం



సిహెచ్.రమేష్,ఎస్.కె.అస్గర్ బాషా, ఎండి.హసన్,బి.సత్యనారాయణ, ఎం.గోపాల్ జి.తిరుపతి,ఎం. రాజయ్య, ఏ.కుమార్,బి.కొమురయ్య పుల్లూరి పోశం,బి.శంకర్,ఓ.లచ్చయ్య ఆర్.గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...


# కుమార్తె శ్రీ వైష్ణవి జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడం యాదవ్ కు అభినందన..

## ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ వారి కుమార్తె శ్రీ వైష్ణవి 11వ పుట్టినరోజు సందర్భంగా 27 వ సారి రక్తదానం చేయడం అభినందనీయమని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం రెండుసార్లు సంవత్సరంలో రక్తదానం చేసే వారికి గుండె జబ్బు, క్యాన్సర్,కొలెస్ట్రాల్ వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఇటీవల వెల్లడించిన పరిశీలనలో తెలియజేయడం జరిగిందని అన్నారు.కుటుంబ సభ్యుల జన్మదినాలకు,మహనీయుల జయంతి వర్ధంతి లకు రక్తదానం చేయడానికి ముందుకురావాలని అన్నారు.కుమార్తె జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన రక్తదాత లక్ష్మణ్ యాదవ్ కు అభినందనలు తెలియజేశారు.

# డిఎస్పీ సిహెచ్ వెంకటరామారావు వారి పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభలో పాల్గొన్న డాక్టర్ చల్లా.



**ఆలమూరు, జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** నాడు ఆలమూరు ఎస్సై గా పనిచేసి ఈనాడు సిఐడి డిఎస్పీ గా పదవీ విరమణ చేసిన చిలకా వెంకట రామారావు పదవీ విరమణ ఆత్మీయ సన్మానసభకు హాజరైన ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.రాజమండ్రిలోని వివి గార్డెన్స్ లో మంగళవారం డిఎస్పీ చిలకా వెంకట రామారావు పదవీ విరమణ ఆత్మీయ సన్మానసభ అత్యంత ఘనంగా జరిగినది.సుమారు 40 సంవత్సరాలు పోలీసుశాఖలో ఎస్సై నుండి డిఎస్పీ గా బాధ్యతలు నిర్వర్తించి, నిజాయితీకి మారు పేరుగా డ్యూటీ చేసి, బాధితులకు అండగా బాధ్యులపై కొరడా ఝుళిపించి, ఏ ఒక్క రాజకీయ నాయకుడి వత్తిడులకు లొంగకుండా చట్టప్రకారం ఫాలో అయిన నిజాయతీ పరుడు డిఎస్పీ రామారావు అని డాక్టర్ చల్లా డిఎస్పీ వారి సేవలను కొనియాడారు. వారి మీద ఉన్న అభిమానంతో దుశ్శాలువా కప్పి,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,ఆకుల భీమేశ్వర్రావు,ఎడిషినల్ ఎస్పీలు నందమూరి మురళీకృష్ణ,ప్రసన్నకుమార్, డిఎస్పీ సుంకర మురళీమోహన్,రిటైర్డ్ ఎడిషనల్ ఎస్పీ వీరారెడ్డి,రిటైర్డ్ డిఎస్పీలు పసుపులేటి రామారావు,ఆవుల సుబ్బారావు,సిఆర్సీ మాజీ చైర్మన్ నందం సత్యనారాయణ,యెరుబండి ధర్మరాజు,దూలం రామలింగేశ్వర్రావు,కొండ్రెడ్డి శ్రీనివాస్,నామాల ఏసురాజు(సాక్షి రాజు),సూరపురెడ్డి సుబ్బారావు(జ్యోతి సుబ్బారావు),నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు

## ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి.



**వేపాడ జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయి,అధికారం పేరుతో ఊరేగిన,ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టి రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు జూన్ 4వ తేదీ అని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. బుధవారం లక్కవరపుకోటలో పార్టీ క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ సైకో పాలనకు అంతం పలికి ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందారన్నారు. అలాగే ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టి,ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికారు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజుని ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ ప్రజల కోసం పనిచేస్తున్నామని, ప్రజల ఆశలు, ఆకాంక్షల నెరవేర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి.సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పట్టాలెక్కించడం జరిగిందన్నారు. రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నానని, వచ్చే 4ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మాట ఇస్తున్నట్లు చెప్పారు.విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులను అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

# మొక్కలు నాటి పర్యావరణం పరిరక్షించాలి

## ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ.






**వేపాడ జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** మానవాళి మనుగడను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్యనారాయణ అన్నారు. బుధవారం పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ అధ్యక్షతన ప్రపంచ పర్యావరణం దినోత్సవం గురించి అలాగే యోగాంధ్ర కార్యక్రమంపై మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు అనగా గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చెత్త సంపద కేంద్రాల సమీపంలో అలాగే ప్రభుత్వ చెరువు గట్లపై ప్రభుత్వ కార్యాలయాలు దగ్గర మొక్కలు నాటాలని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై అవగాహన కల్పించాలన్నారు.ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు.అలాగే యోగా ద్వారా ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యం పొందుతారని సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్న యోగేంద్ర కార్యక్రమంలో ప్రతి ఒక్క టి.ఓ.టి 70 మందికి అనువైన ప్రదేశంలో శిక్షణ ఇవ్వాలన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని,ఈనెల 7వ తేదీన 14వ తేదీన యోగాంధ్రా పై అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నా రు. అలాగే ఈ నెల 21వ తేదీన ప్రపంచ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జె రాములమ్మ, ఎంఈఓ పి.బాల భాస్కరరావు, ఏపీఓ పి.ఆదిలక్ష్మి, ఈ.సి జోగారావు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయునిగా సుకుమాంబకుమారి





**మార్కాపురం జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల జరిగిన ప్రమోషన్లలో బాగ%శీ%గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయురాలిగా %ళి% గ్రేడ్ 2 హెడ్మాస్టర్ %రి% గా నిమించబడ్డారు. నంద్యాల జిల్లా శిరివెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న తుంబేటి సుకుమాంబకుమారి పదోన్నతి పై చిన్న హరివణ%శీ% జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా నియమితులయ్యారు. ఆదివారం తమ విధులలో చేరారు. అప్పటివరకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా చేస్తున్న సమత పాఠశాలలోనికి స్వాగతం తెలియజేస్తూ బాధ్యతలు అప్పగించారు. నూతన ప్రధానోపాధ్యాయురాలికి చిరు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. గణపతి, పి .రామద్దిలేటి , హరికృష్ణ రెడ్డి, వెంకటరమణ, ఉషారాణి, శంకర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

## బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు "సంపరి శివకుమార్"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరవేస్తూ అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్ తెలిపారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పద్మరాజు అధ్యక్షతన మండల పదాధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలను రూపొందించి అమలుపరుస్తుందన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం దేశ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోది దేనన్నారు. మండలంలో పార్టీకు పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా ప్రతి నేత కార్యకర్తగా సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయి నుండే పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ విధి విధానాలపై సభ్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు పద్మరాజు (నాని), సన్యాసిరావు, పార్టీ జిల్లా నేతలు మేడిబోయిన చక్రారావు(చిన్న ), గాలి దేముడు శరభయ్య అర్జున్ రెడ్డి దారకొండ త్రినాథ్ మండల సహాయ కార్యదర్శి చిన్నిరాజు, నాగేష్, సిద్దు రాజవొమ్మంగి మండల బిజెపి మండల కార్యదర్శి శ్రీను తదితర పలువురు పాల్గొన్నారు.

# భూభారతి చట్టాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వం పిలుపు


## భూ సమస్య లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం'






**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి భీంగల్,, జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండలంలోని బడా భీంగల్ గ్రామంలో సర్వ సమాజ్ కమిటీ భవనంలో బుధవారం నాడు భూ భారతి రెవిన్యూ సదస్సు నిర్వహించారు.తహశీల్దార్ మొహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో రైతుల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. వాటిని పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతి రైతుకు భూ సమస్య లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకు రెవెన్యూ శాఖ రైతుల కోసం పనిచేస్తుందని తహసిల్దార్ చెప్పడం జరిగింది ఏదైనా భూ సమస్య ఉంటే మధ్యవర్తి వ్యక్తులకు నమ్మద్దు అని తహసిల్దార్ చెప్పడం జరిగింది కార్యక్రమంలో ఆర్ ఐ మల్లేష్, సాయ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ సృజన, సొసైటీ చైర్మన్ శివ సాయి నర్సయ్య, నాయకులు రాగుల మోహన్ పట్టణ అధ్యక్షుడు రమేష్ సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సాయిబా బా లింబాద్రి ,రెవెన్యూశాఖ, సర్వే అధికారులు,సలహా కమిటీ సభ్యులు మహిళా రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన బిజెపి నాయకులు పైలా కృష్ణారెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం బిజెపి నాయకుడు శ్రీకాంత్ రెడ్డి సోదరి వివాహానికి బిజెపి ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకుడు పైల కృష్ణారెడ్డి బుధవారం వివాహానికి హాజరైనారు. ఈ వివాహానికి జిల్లా నాయకులు కొప్పుల గంగారెడ్డి, బిజెపి నాయకులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు .

అఖండ భూమి

గురువారం 05-06-2025

# ప్రభుత్వ బంధలను మింగేస్తున్నారు...?







## బందలకు ఆనుకొని రాతి క్రషర్ల నిర్మాణం

## అధికారులకు తెలిసినా పట్టించుకోని వైనం

**వేపాడ జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** ( ప్రభుత్వ చెరువులకు, సాగునీటి బంధలకు ఆనుకొని రాతిక్రషర్ల నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వకూడదని ప్రభుత్వ అధికారులకు తెలిసినప్పటికీ ప్రభుత్వ సాగునీటి బంధల పక్కనే రాతి క్రషర్ల నిర్మాణాలు చేపట్టారు. అనుమతులు ఇచ్చి ప్రభుత్వ అధికారులే మనకు అనుకూలంగా ఉండి మనం చెప్పింది చేస్తున్నప్పుడు, మనకు అడ్డు అదుపు ఏముంది అన్న చందంగా రాతి క్రషర్ల యజమానుల తీరుకు నిదర్శనం ఈ క్రషర్ల నిర్మాణం చేపట్టడమే.ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసినా యజమానులకు అండగా అనుకూలంగా నడుస్తున్నారు తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవడంపై పలు అనుమానాలకుతావిస్తోంది.దీంతో సాగునీటి బంధలు ఆక్రమణల్లోకి వెళ్లాయి.) మండలంలోని వావిలపాడు రెవెన్యూలో సర్వే నంబర్ 96 కూనిరెడ్డిబంధ,సర్వే నంబర్ 99 సబ్బవరపు బంధలకు ఆనుకొని రాతి క్రషర్ల నిర్మాణం చేపట్టి బందలతో పాటు, వర్షాల పడితే వచ్చే గెడ్డవాగులను సైతం ఆక్రమించడంతో రైతుల సాగునీరు ప్రశ్నర్థకంగా మారింది.క్రషర్ల నిర్మాణం చేపట్టాలంటే కనీసం దరిదాపుల్లో ప్రభుత్వ చెరువులు గాని,బంధలుగాని ఎటువంటివి ఉండకూడదనే నిబంధనలు లేకపోలేదు.కానీ ఈ నిబంధనలేవి వీరికి వర్తించవన్న చందంగా అధికారులతో కుమ్మక్కై బంధల పక్కనే రాతి క్రషర్ల నిర్మాణం చేపట్టారు.కాగా వీరికి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏముంది. ఆ అధికార పార్టీ నాయకులతో వీరికి ఉన్న సత్సంబంధాలు వీరు ఏపనులు చేపట్టిన ఎటువంటి ఇబ్బందులు వచ్చిన వారే చూసుకుంటారని ధీమా కూడా వీరికి లేకపోలేదు.కాగా సంబంధిత రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు కూడా యజమానులతో పాటు అధికార పార్టీ నాయకుల ఆదేశాలకు తలోగ్గి ఎటువంటి చర్యలు చేపట్టకుండా వారితో చేతులు కలిపి మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారు.ఏది ఏమైనా ప్రభుత్వ బంధలను రాతి క్రషర్ల యజమానులు వారికి అనుకూలంగా మలుచుకొని మింగేస్తున్నారని చెప్పడంలో ఏటువంటి సందేహం లేదు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన రాతి కషర్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేకుంటే ప్రభుత్వ బంధలు,గెడ్డ వాగులు, ఒకప్పుడు అక్కడ ఉండేవని చెప్పుకోవడానికి తప్ప బంధలు కనిపించకుండా కనుమరుగయిపో తాయని వ్యవసాయ రైతులు ఆందోళన చెందుతున్నారు.

# కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఏం సాధించారు?

సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి,నెరవేర్చకుండా ప్రజలను మోసంచేసారు

రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతూ ప్రజలను అష్టకష్టాలు పెడుతున్నారు

వైసిపి శ్రేణులను అరెస్టులు చేస్తూ రాక్షసానందం పొందుతున్నారు

రాష్ట్రంలో ఏ వర్గ ప్రజల్లో సంతోషం లేదన్నది వాస్తవం

సంపద సృష్టిస్తామని చెప్పి, రాష్ట్రాన్ని అప్పులమయం చేస్తున్నారు

ఏ ముఖం పెట్టుకుని సుపరిపాలన వేడుక చేస్తారు

శాంతియుతంగా ర్యాలీ చేస్తుంటే నల్లబెలూన్లు, కండువాలు లాక్కోవడం,

డీజే వాహనం సీజ్ చేయడం దారుణం

ఎల్లకాలం చంద్రబాబు ప్రభుత్వం ఉండదని పోలీసులు గుర్తుపెట్టుకోవాలి

రేపు మా ప్రభుత్వమే ప్రజా ప్రభుత్వమే అని తెలుసుకోవాలి

వెన్నుపోటు దినం కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్





**రాజమహేంద్రవరం, జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** ఎన్నో హామీలు గుప్పించి సూపర్ సిక్స్ హామీల పేరుతో నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ధ్వజమెత్తారు. ఏడాది పాలనలో చేసింది ఏమీ లేదన్నారు. అందుకే చంద్రబాబు మోసాన్ని ప్రజలకు తెలియజేయడానికి నిరసన కార్యక్రమాన్ని వైసిపి తలపెట్టిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీ భరత్ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం బుధవారం జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా చంద్రబాబు చేసిన మోసం, సాగిస్తున్న అరాచకాలకు నిరసనగా జాంపేట ఆజాద్ చౌక్, జండా పంజా రోడ్, సూర్య హెూటల్, సబ్ కలెక్టరేట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. బాబు ష్యూరిటి మోసం, ఉచిత పంటల బీమాకు పంగనామాలు, నిరుద్యోగ భృతి నెలకు రూ 3000వేలు ఎప్పుడిస్తావ్ బాబు .. వంటి నినాదాలతో కూడిన ప్ల కార్డులు చేతబట్టి, నల్లబెలూన్ల, నల్ల కండువాలు ధరించి వైసిపి శ్రేణులు ర్యాలీలో పాల్గొన్నారు. అయితే పోలీసులు బెలూన్లను , నల్ల కండువాలను లాక్కుని చిందరవందర చేసారు. డీజేను సీజ్ చేసారు. ఈ చర్యలకు వైసిపి శ్రేణులు నిరసన తెలుపుతూ అడ్డుకోవడం, పోలీసులు నిరసనకారులను లాక్కెళ్లడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. శాంతియుతంగా ర్యాలీ చేస్తుంటే, పోలీసులు ఇలా చేయడం ఎక్కడి న్యాయమని భరత్ నిలదీశారు. పార్టీ శ్రేణులను లాక్కెళ్ళడాన్ని ఆయన అడ్డుకున్నారు. ర్యాలీ అనంతరం వైసిపి జిల్లా పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి తదితరులతో కల్సి మాజీ ఎంపీ భరత్ ఆర్డీవోకు వినతిపత్రం అందజేసారు. ఈసందర్భంగా మాజీ ఎంపీ భరత్ మీడియాతో మాట్లాడుతూ ఒక్క హామీ నిలబెట్టుకోలేదు సరికదా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తున్నారని విమర్శించారు. ప్రజలను అష్టకష్టాలు పెడుతున్నారని, మరోపక్క వైసిపి శ్రేణులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తూ రాక్షసానందం పొందుతున్నారని ఆయన విమర్శించారు. కూటమి పాలన వచ్చాక రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలు సంతోషంగా లేరన్నది వాస్తవమన్నారు. సంపద సృష్టి అని చెప్పారని, ఎక్కడ సృష్టించారని ఆయన నిలదీశారు. సంపద సృష్టించకపోగా లక్షా 60వేల కోట్లరూపాయలు అప్పు చేసి, రాష్ట్రాన్ని అప్పులమయం చేశారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ధాన్యం రైతులు గానీ, మిర్చి రైతులు గానీ, ప్రత్తి రైతులు గానీ, ఆక్వా రైతులు గానీ, పొగాకురైతులు గానీ, ఏ రైతుని చూసినా పరిస్థితి దయనీయంగానే ఉందన్నారు. ఏ రైతుకి మద్దతు ధర రావడం లేదన్నారు. రైతులకు సబ్సిడీ ఇస్తామని చెప్పి ఇవ్వడం ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి నెలకు రూ 3000వేలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని భరత్ పేర్కొన్నారు. ఆఖరికి డీఎస్సీ కూడా ఆలస్యంగా ప్రకటించి కనీసం సమయం కూడా ఇవ్వకుండా పరీక్షలు పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన విమర్శించారు. రేషన్ నేరుగా ఇంటికి అందించే ఎండియు ఆపరేటర్లను తొలగించి, మళ్ళీ షాపుల దగ్గరకు రమ్మనడం దారుణమన్నారు. ఎండియు ఆపరేటర్లకు ఒప్పందం ఇంకా రెండేళ్ల వరకు ఉన్నప్పటికీ తొలగించడం దారుణమన్నారు. పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు ఇప్పుడు ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, రేపొద్దున పవన్ కళ్యాణ్ కి కూడా వెన్నుపోటు తప్పదని భరత్ వ్యాఖ్యానించారు. ఇది గుర్తించి నడుచుకోవాలన్నారు. ఈ ఆందోళన కార్యక్రమానికి విశాఖ నుంచి వచ్చిన పరిశీలకులు గురుమూర్తి రెడ్డికి, అలాగే ఆందోళనలో పాల్గొన్న వైసిపి శ్రేణులకు భరత్ ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందేలా చేస్తున్నాం






– పేపరు మిల్లు సీఎస్ఆర్ ఫండ్స్ రూ.62 లక్షలతో ఏర్పాటు చేసిన న్యూరాలజీ, అంకాలజీ ఆధునిక పరికరాలు అందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

– వైసీపీ పాలనలో ఆసుపత్రిని భ్రష్టుపట్టించారు

– కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్నో సదుపాయాలు కల్పించాం

– ఏడాదిలో రూ.75 లక్షల సీఎస్ఆర్ నిధులు తెచ్చాం

**రాజమహేంద్రవరం జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ పాలనలో భ్రష్టుపట్టించడంతో వెంటిలేటర్ పై ఉన్న రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిని మెరుగైన వైద్య సేవలు అందించేదిశగా తీర్చిదిద్దుతున్నామని రాజమండ్రిసిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. ఏపీ పేపరుమిల్లు సీఎస్ఆర్ నిధులు రూ.62 లక్షలతో ప్రభుత్వ ఆసుపత్రికి సమకూర్చిన అత్యాధునిక న్యూరాలజీ నికోలెట్, అంకాలజీ, సర్జికల్ అంకాలజీ, న్యూరో సర్జికల్ పరికరాలను ఏపీ పేపర్ మిల్లు ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ ముఖేష్ జైన్ తో కలిసి బుధవారం ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ కు అందించారు. అనంతరం ఈఈజి మిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ఆసుపత్రిని ప్రక్షాళన చేసేందుకు అసెంబ్లీలో మాట్లాడి నోడల్ అధికారిని నియమించామని, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు చేస్తున్న కృషిలో భాగంగా నెలలో రెండు సార్లు ఆసుపత్రిని సందర్శిస్తున్నామని ఈ విధంగా ఈ ఏడాదిలో సుమారు 23 సార్లు తాను, కూటమి నాయకులు ఆసుపత్రిని తనిఖీ చేశామని చెప్పారు. వైసీపీ పాలనలో మార్చురీ వద్ద శవాలను పీక్కుతినే రాబందుల మాదిరి మృతుల బంధువుల నుంచి డబ్బు వసూలు చేసేవారని ఆయన విమర్శించారు. ఏడాదిలోనే రూ.70 లక్షలు సాధించగలిగానని, అలాగే రాజమండ్రి సిటీ నియోజకవర్గానికి రూ. 3.85 కోట్ల సీఎస్ఆర్ నిధులు తేగలిగానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఒక్క పేపరుమిల్లు కాకుండా ఓఎన్జీసీ కె.జి, పీజీ ప్రాజెక్టు, తదితర సంస్థల నుంచి సీఎస్ఆర్ ఫండ్స్ తీసుకువచ్చినట్లు ఆయనవివరించారు. పేపరు మిల్లు నుంచి రూ. కోటి 32 లక్షలతో కోటిలింగాలపేట వర్షం ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టామని, ఓఎన్జీసీ నుంచి రూ.45 లక్షల నిధులతో 45వ వార్డు హాలో కమ్యూనిటీ హాలు రెన్నోవేట్ చేస్తున్నామని, ప్రభుత్వం ఒకటి నిర్వహిస్తున్నా మరోకటి కావాలని వంద మంది మహిళలకు ఉపయోగపడే కుట్టు శిక్షణ కేంద్రానికి రూ.15 లక్షల సీఎస్ఆర్ నిధులు తేగలిగానని, రూ.50 లక్షలతో బీసీ సంక్షేమ వసతి గృహాల్లో మరుగుదొడ్ల మరమ్మతులు చేయించి వారికి అందుబాటులోకి తెచ్చామని ఆయన చెప్పారు. అలాగా ఎస్సీ బీసీ మహిళా వసతి గృహాల్లో సివిల్ పనులకు రూ. 36 లక్షలతో పనులు చేయిస్తున్నామని ఆయన చెప్పారు.తన మిత్రుల సహకారంతో రూ.4 లక్షలతో ఆసుపత్రిలో ఆర్. ఓ. ప్లాంటు ఏర్పాటు చేశామని, మరో రూ.4 లక్షలతో నాలుగు ఫ్రీజరు బాక్సులు ఇచ్చామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. గతంలో వైసీపీ నాయకులు అలా ఎందుకు సాధించలేక పోయారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రశ్నించారు. నగరం, అభివృద్ధికి, నగర ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని సీఎస్ఆర్ నిధులు తీసుకు వస్తున్నామని ఆయన చెప్పారు. పేపరుమిల్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముఖేష్ జైన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సూచన మేరకు తమ మిల్లు సీఎస్ఆర్ నిధులతో వీటిని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులోను సహకారం అందిస్తామని చెప్పారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్యప్రభ మాట్లాడుతూ ఆసుపత్రికి ఈరోజు చాలా సుదినమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సహాయ సహకారాలతో పేపరుమిల్లు యాజమాన్యం న్యూరాలజీ, సర్జికల్ అంకాలజీ, న్యూరో సర్జరీ పరికరాలు ఏర్పాటు చేశారని సంతోషం వ్యక్తంచేశారు. తమ సూపర్ స్పెషాలిటీ విభాగానికి ఈ స్పెషల్ ఎక్విప్మెంట్ చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రజల జీవన విధానంలో వస్తున్న మార్పులతో వచ్చే జబ్బులకు చికిత్స అందించడానికి ఇవి ఉపయోగపడతాయని ఆమె అన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మిల్లు యాజమాన్యానికి డాక్టర్ సూర్యప్రభ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నాయకులు మజ్జి రాంబాబు, రెడ్డి మానేశ్వరరావు, కేబుల్ మురళి, మరుకుర్తి రవి యాదవ్, జక్కంపూడి అర్జున్, మొకమాటి సత్యనారాయణ, దాస్యం ప్రసాద్, సలాది ఆనంద్, అగురు ధన్ రాజ్, కొత్తపల్లి కిషోర్, రుంకాని విజయ్, ఉమామహేశ్వరి, దొంగ నాగమణి, మోతా నాగలక్ష్మి, కంపెనీ సెక్రటరీ బిజయ్ కుమార్ సాంకు, దాసరి తాతారావు, అజ్జరపు రమేష్, బూరా రమణ, జయ రామ్, శివా రెడ్డి, విశ్వనాథ రాజు, ఆకుల విజయ భారతి తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు ఉపయోగంగా నీటి తొట్టె



**యర్రగొండపాలెం జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని మురారిపల్లి పొలాల ప్రాంతంలో మహాత్మా గాంధీ. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.33,247 వ్యయంతో నిర్మించిన పల్లె పండుగ పశువుల నీటి తొట్టె పశువులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. గతంలో వర్షాలు కురవక కుంటలు, గుంతల్లో నీరు లేక పశు జీవాలు తీవ్ర ఇబ్బందులు పడేవని మురారిపల్లి టిడిపి నాయకులు మేడగం సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తిని ఏర్పాటు చేసి నీటి తొట్లను ప్రతిరోజూ రెండుసార్లు నీటితో నింపుతున్నామన్నారు. దీంతో పశువులు నీటి కోసం ఇబ్బంది పడకుండా నేరుగా నీటి తొట్ల దగ్గరకు వచ్చి దాహార్తి తీర్చుకుంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి గ్రామ అధ్యక్షుడు తెల్లమేకల. రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైపాలెంలో వెన్నుపోటు దినంపై భారీ నిరసన ర్యాలీ

యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్





**యర్రగొండపాలెం జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక మలుపుగా మారిన వెన్నుపోటు దినంను వైసీపీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుండగా యర్రగొండపాలెం పట్టణంలో బుధవారం ఈ కార్యక్రమం భారీ స్థాయిలో విశేష స్పందనతో సాగింది. నియోజకవర్గ ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ నేతృత్వంలో పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ వైఎస్సార్ విగ్రహం వరకు చేరింది. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం తహశిల్దార్ కార్యాలయానికి చేరుకొని తహశిల్దార్ మంజునాథరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ మా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై జరుగుతున్న కుట్రలు ప్రజాస్వామ్యానికి వెన్నుపోటులాంటివి. ప్రజల విశ్వాసాన్ని తాకట్టు పెట్టే ఈ చర్యలను ప్రజలు తిప్పికొడతారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళుతున్న జగన్ నాయకత్వం నుంచి ప్రజలను దూరం చేయాలన్నది అసంభవం. ఇది యుద్ధం కాదు, ఇది ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం. మేము వెనక్కి తగ్గేది లేదు. ప్రజలు మాతో ఉన్నారు. నైతికత మాతో ఉంది. ఏడాది పాలనలోనే సంక్షేమ పథకాలకు వెనుపోటు పొడియారు. అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేశారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చలమారెడ్డి, రామావత్ అరుణాబాయి, కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, ఫిలిప్, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఏకుల ముసలారెడ్డి, వెంకట రమణారెడ్డి, ఆళ్ల ఆంజనేయరెడ్డి, గుమ్మా యల్లేష్ యాదవ్, రాములు నాయక్, కందూరి గురు, గురిజేపల్లి వలి, కందూరి కాశీ, పిచ్చయ్య యాదవ్, సింగారెడ్డి పోలిరెడ్డి, ఓబుల్ రెడ్డి, మాజిద్, సింగా ప్రసాద తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులకు అన్నదానం



**యర్రగొండపాలెం జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని రాళ్లవాగు సమీపంలో గల సన్ సేవాలయంలో ఆశ్రయం పొందుతున్న మానసిక వికలాంగులకు బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ నాయకులు బడిపాటి మరియదాసు పుట్టినరోజు నేపధ్యంలకీ కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో మానసిక వికలాంగులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి పెద్ద పాలంకయ్య, కనమాల కోటేశ్వరరావు, తెప్పల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పల్లంకుర్రు గ్రామం, తెలుగుదేశం

# పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**కాట్రేనికోన జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** జరిగిన గ్రామ కమిటీ సమావేశం లో నూతన గ్రామ కమిటీ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గ్రామ కమిటీ అధ్యక్షులు గా ఇసుకుపట్ల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా వైదాడి పాండురంగ రావు, ప్రధాన కార్యదర్శి గా తానింకి శ్రీనివాస్, కార్యనిర్వాక కార్యదర్సులు గా

1)విత్తనాల రాంబాబు,

2)పులుగు సురేంద్రబాబు 3)సత్యవాడ రామస్వామి

సాధారణ కార్యదర్సులు :

1)మారిశెట్టి వెంకటేశ్వరరావు


2)మెల్లం సువర్ణజ్యోతి

3)పలివెల నాగేంద్ర ప్రసాద్

కోశాధికారి గా: పొత్తూరి వీర్రాజువర్మ లు ను ఎన్నుకోవడం జరిగింది

ఈ సమావేశం లో పల్లంకుర్రు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# శ్రీశైల దేవస్థానం ఆలయ ప్రాంగణంలోనివీరభద్రస్వామికి విశేష పూజలు



**శ్రీశైలం జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలా వీరభద్రస్వామివారికి విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఏలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిణోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది:

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన తండ్రి కొడుకు



**కాట్రేనికోన జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులకు తీవ్ర గాయాలు ముమ్మిడివరం మోటార్ సైకిల్ పై వెళుతున్న తండ్రి కొడుకులు వెనక నుండి టాటా ఎస్ వాహనం ఢీ కొట్టడంతో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ముమ్మిడివరం టి టి ఆర్ నగర్ కు చెందిన ఏడిద సోమరాజు అతని కుమారుడు సుదర్శన్ ఇద్దరు మోటార్ సైకిల్ పై అమలాపురం వైపు వెళుతుండగా మహిపాల చెరువు సెంటర్లో వెనక నుండి వస్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొట్టడంతో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు 108 అంబులెన్స్ లో అమలాపురం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

అఖండ భూమి

గురువారం 05-06-2025

# తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.56 లక్షల జడ్పీ నిధులు

## మానుకొండవారిపాలెంలో ప్రధాన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం.. గణపవరంలో తాగునీటి ఫిల్టర్ బెడ్ల ఏర్పాటుకు మార్గం సుగమం..



**చిలకలూరిపేట జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో అటు పంచాయతీలుగా మనుగడ సాగించలేక... ఇటు మున్సిపాలిటీపరిధిలో అభివృద్ధికి నోచక ఇబ్బంది పడిన మానుకొండవారిపాలెం, గణపవరం గ్రామాల్లో పలు అభివృద్ధిపనులకు నిధులు మంజూరయ్యాయి. మానుకొండవారిపాలెంలో 40లక్షల లీటర్ల సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం, నాదెండ్ల మండలం గణపవరంలో నూతన ఫిల్టర్ బెడ్ల నిర్మాణానికి జడ్పీ నిధులు కేటాయిస్తున్నట్టు జిల్లా పరిషత్ కార్యాలయవర్గాలు ధృవీకరించాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి.. రెండు గ్రామాల్లో మొత్తం రూ.56లక్షలతో ఆయా పనులు ప్రారంభం కానున్నాయి. త్వరలోనే వాటికి సంబంధించిన టెండర్లు ఖరారుచేసి, ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం పనులు ప్రారంభించడం జరుగుతుంది. చిలకలూరిపేట మున్సిపాలిటీలో విలీనం చేయడం వల్ల మానుకొండవారిపాలెం, గణపవరంతో పాటు పసుమర్రు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు. గ్రామసమస్యలను శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. గతపాలకులు ఆ మూడు గ్రామాలను ఇష్టానుసారం మున్సిపాలిటీలో విలీనం చేయడంతో అభివృద్ధిలేక.. పంచాయతీలకు ఏ విధమైన నిధులు రాక సమస్యలు ఎక్కువై ప్రజలు ఇబ్బందులు పడిన విషయాన్ని శాసనసభ్యులు అసెంబ్లీ సాక్షిగా కూడా ప్రభుత్వానికి తెలియచేయడం జరిగింది. ఎమ్మెల్యే ప్రత్తిపాటి విజ్ఞప్తిపై, ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ చిలకలూరిపేట వచ్చి, గణపవరం గ్రామాన్ని సందర్శించి, మూడుగ్రామాల ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో విలీనం వల్ల తమ గ్రామాలకు జరిగిన నష్టాన్ని గ్రామస్తులే స్వయంగా ఆయనకు తెలియచేశారు. వారి బాధలు విని, గ్రామాల్లోని సమస్యలు ప్రత్యక్షంగా చూసిన కృష్ణతేజ ప్రధానమైన తాగునీటి సమస్య పరిష్కారానికి సరిపడా నిధుల్ని జడ్పీ నుంచి కేటాయించాలని జిల్లా పరిషత్ సీ.ఈ.వో జ్యోతిబసును ఆదేశించడం జరిగింది. గ్రామస్తుల సమిష్టిపోరాటం.. కృష్ణతేజ ఆదేశాలతో ఎట్టకేలకు రెండు గ్రామాల్లోని తాగునీటిసమస్య పరిష్కారానికి రూ.56లక్షల జడ్పీ నిధులు మంజూరు చేయడం జరిగింది. నిధుల మంజూరుకు సంబంధించిన సమాచారాన్ని జిల్లా పరిషత్ కార్యాలయ వర్గాలు ధృవీకరించాయి" అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కార్యాలయ వర్గాలు బుధవారం ఒకప్రకటనలో తెలియచేశాయి.

# బిజెపి రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టిస్తోంది





## -జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి
## -కోటగుమ్మం వద్ద నుంచి ప్రజాస్వామ్య సంరక్షణ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

**రాజమహేంద్రవరం జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏ.ఐ.సీ.సీ) ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏ.పి.సి.సి) అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి పర్యవేక్షణలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య సంరక్షణ.. రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ బుధవారం జరిగింది. స్థానిక కోటగుమ్మం వద్ద దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ర్యాలీ ప్రారంభించారు. ప్రతి షాప్ కి వెళ్లి ప్రజలకు ప్రజాస్వామ్య సంరక్షణ రాజ్యాంగ పరిరక్షణ కరపత్రాలు పంపిణీ చేశారు. మెయిన్ రోడ్డు మీదుగా ఫ్రూట్స్ మార్కెట్, గాంధీ, నెహ్రూ విగ్రహాల సెంటర్ వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా టీ.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టిస్తోందని ఆరోపించారు. సాక్షాత్తు హోమ్ మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ పట్ల అవమానకరంగా వ్యవహరించారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి హిందూ రాజ్యాంగాన్ని తేవాలని బిజెపి చేస్తున్న కుట్రలను ప్రజలందరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. త్వరలోనే మన భారత దేశానికి కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ ప్రజలకు అన్ని విధాలుగా అన్యాయం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపాలని కోరారు. ఈ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలను వివరించి వారిలో చైతన్యం తేవడానికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీకి మంచి స్పందన వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలు కొనసాగుతాయని తెలిపారు. పిసిసి ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, రాజమండ్రి సిటీ అధ్యక్షులు అబ్దుల్లా షరీఫ్, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మోతా శారద, రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ తడాల కొండరాజు, రాజానగరం కోఆర్డినేటర్ శ్రీనివాస్ వడియార్, నిడదవోలు కోఆర్డినేటర్ కారంకి వెంకటేశ్వరరావు, నిడదవోలు సిటీ ప్రెసిడెంట్ మేడవరపు భద్రం దొర, పిసిసి సెక్రెటరీ చిన్నం మురళీకృష్ణ, కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకర్ల శ్రీ హరి బాబు, జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ దుర్గా రెడ్డి, పిసిసి మెంబర్స్ బెజవాడ రంగారావు, పట్నాల శ్రీనివాసరావు, వెలగా రామకృష్ణ, సుంకర సత్యనారాయణ, సాఖ పుల్లారావు, పాకా సురేష్, ఎండి జమీర్ రహ్మాన్, పిఎస్ఎన్ రాజు, యు. సత్తిబాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్డర్ బాబి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు కోడినాగుల పట్టాభి, కాగిత సుధాకర్, బత్తిన చంద్రరావు, పిరుదోష్, జావిద్ అత్తర్, ఆలీ, తూర్పుగోదావరి జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లు, వివిధ విభాగాల ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు ప్రజాస్వామ్య సంరక్షణ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను విమర్శిస్తే సహించం

## తాలూక ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి



**రొళ్ల, జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** గత ఏడాది రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి అమూల్యమైన ఆదరణను ఇచ్చి, తిరిగి అధికారాన్ని అప్పగించిన రోజు ఈ రోజు అని మడకశిర నియోజకవర్గ తాలూకా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి అన్నారు.బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా రెపరెపలాడిన రోజు ఆ చారిత్రాత్మక గెలుపు అనంతరం పార్టీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, ప్రజాసేవ, పారదర్శక పాలన ప్రజల్లో నమ్మకాన్ని రెట్టింపు చేసిందన్నారు.ఈ గెలుపు పునాదులపై మన మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ ప్రజలకు చేరువైన పాలనను అందిస్తూ, ఆదర్శ నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుకు అభినందనలు అన్నారు.గ్రామల అభివృద్ధికి ఎల్లప్పుడూ అంకితభావంతో నిలిచి, గ్రామ ప్రజల మేలు కోసం పగటిపూట ప్రజల్లో, రాత్రిపూట ఆలోచనల్లో మునిగిపోయేలా సేవలందిస్తున్న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుల గుండుమల తిప్పేస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు.ఈ ఏడాది కాలంలో గ్రామంలో చేపట్టిన సోలార్ ప్లాంట్, పరిశ్రమల అభివృధి, రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, వ్యవసాయ రైతులకు ట్రాన్స్ఫార్మర్, పేదలకు నూతన నివాస గృహాల ప్రణాళికలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్న వైసీపీ విమర్శించడం సిగ్గుచేటు అన్నారు.వెన్నుపోటు గురించి నీకంటే ఎవరికి బాగా తెలుసు బాబాయికి వెన్నుపోటు, అమ్మ చెల్లికు వెన్నుపోటు, అన్నారు.గంజాయి అమ్మే వాళ్ళని పరామర్శించడం, శవ రాజకీయాలు చెయ్యడం నీకు సాటి ఎవరూ లేరన్నారు.అసెంబ్లీలో ప్రజా సమస్యల గురించి మాట్లాడకుండా ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన ఇంకా బుద్ధి రాలేదా అని విమర్శించారు.అవినీతి గురించి మీరు మాట్లాడతారా ఈరలక్కప్ప అస్సలు అవినీతి కి పర్మనెంట్ అడ్రస్ మీ పార్టీ, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు గురించి మాట్లాడే అర్హత మీ పార్టీ అధినేత జగన్ కి కూడా లేదు. మడకశిర నియోజకవర్గంలో కని,విని ఎరుగని రీతిలో అధివృది పథంలో దూసుకుపోతున్న తరుణంలో ఇలాంటి మాటలు మాట్లాడటానికి మీకు నోరు ఎలా వస్తుందన్నారు. గత ప్రభుత్వం చేసిన అవినీతి ని ఇప్పుడు చెబుతున్నావా ? నోరు అదుపులో పెట్టుకో ఈరలక్కప ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అవినీతి పరుడు అని నిందలు వేయడం కాదు 24 గంటలలో నిరూపించకపోతే మా దళిత సోదరులంతా ఏకమై మీ ఇంటి ముందు ధర్నా చేస్తాం ఖబడ్దార్ ఈరలక్కప్ప అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీలర్ నారాయణ , శివ, నాగరాజు, సురేష్, భూతప్ప దళిత సోదరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో..ప్రజలకు నరకం చూపించారు



## వెన్నుపోటు..గొడ్డలి వేటుకు పేటెంట్ జగన్ దే.
## కుంభకోణాల నుంచి దృష్టి మళ్లించడానికే డ్రామాలు.
## జగన్ తన కుటుంబంలోని వ్యక్తులకే వెన్నుపోటు పొడిచారు...అన్నివర్గాల ప్రజలను నిట్టనిలువునా మోసం చేశారు.
## తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు అమలుచేశాం
## యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు

**యర్రగొండపాలెం జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** జగన్ ఐదేళ్ల పాలనలో ప్రజలకు నరకం చూపించారని, వెన్నుపోటు దినోత్సవం అంటూ కొత్త నాటకం ఆడుతున్న మహా ఘనుడు జగన్ అని, గొడ్డలిపోటుతో సొంత బాబాయిని హత్యచేసిన సంగతి అందరికీ తెలుసునని తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు విమర్శించారు. బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెన్నుపోటు రాజకీయాలలో జగన్ సిద్ధహస్తుడని మండిపడ్డారు. గంజాయి ముఠాను పరామర్శించడానికి జగన్ తెనాలి వెళ్లడం సిగ్గుపడాల్సిన అంశమని, పరామర్శ పేరుతో జగన్ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. సంఘ విద్రోహ కార్యకలాపాల్లో పాల్గొన్న వ్యక్తుల వద్దకు వెళ్లి పరామర్శించడం దారుణమని గూడూరి మండిపడ్డారు. జగన్ అసాంఘిక శక్తులకు అండగా నిలుస్తూ,వారికి నైతిక మద్దతు ఇస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదకరం అని పేర్కొన్నారు. ప్రజలే వైసీపీకి తీర్పు ద్వారా గట్టి బుద్ధి చెప్పారని, అయినా కూడా జగన్ ఇంకా అహంకారంతో వెన్నుపోటు పాటలు పాడుతూ తిరుగుతున్నారన్నారు. వెన్నుపోటు... గొడ్డలి వేటు పేటెంట్ జగన్ రెడ్డిదేనని ఎద్దేవా చేశారు. జగన్ మురాకుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా ఆడుతునారన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు అమలు చేసిందన్నారు. జగన్ సర్కార్ ఐదేళ్లల్లో 85 శాతం హామీలకు ఎగనామం పెట్టిందన్నారు.కాంగ్రెస్ ని అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీని స్థాపించడం నిజం కాదా అని ప్రశ్నించారు. శివకుమార్ స్థాపించిన వైసీపీని కబ్జా చేసి ఫౌండర్ శివకుమారుకు వెన్నుపోటు పొడిచాడన్నారు. ఎత్తుకొని పెంచిన బాబాయ్ ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడని పేర్కొన్నారు. ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని, మద్యపాన నిషేధంపై మాట తప్పి, మడమతిప్పి, విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికే వెన్నుపోటు పొడిచాడని దుయ్యబట్టారు. మెగా డీఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడని, అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదలను, కార్మికులను వెన్నుపోటు పొడిచాడని,ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడన్నారు.

### తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు అమలు

కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మొదటి నెలలోనే పింఛన్ వెయ్యి రూపాయలు పెంచి రూ.4వేలు ఇచ్చామని ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గుర్తుచేశారు. నెలకు పింఛన్లకు రూ.2720 కోట్లు, ఏడాదిలో రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఇప్పటికే కోటి సిలిండర్లు ఇచ్చామన్నారు. దీపం పథకం కోసం ఏడాదికి రూ.2684 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ డైరెకర్లు చెవుల అంజయ్య,సేవ్యా నాయక్,టీడీపీ పట్టణ అధ్యక్షుడు పెరుమాళ్ళ మల్లికార్జున,నాయకులు బివి సుబ్బారెడ్డి,శనగ నారాయణరెడ్డి,మంత్రు నాయక్,మహేష్ నాయుడు,కంచర్ల సత్యనారాయణ గౌడ్,చిట్యాల వెంగల రెడ్డి,మస్తాన్ వలి,మెడబలిమి అచ్యుత రావు,గోళ్ల సుబ్బారావు, అదిరెడ్డి,షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు పొడవడంలో జగన్మోహన్ రెడ్డికి సాటి లేరు

## సర్పంచ్ "మాకాడ బాలరాజు"ప్రధాన కార్యదర్శి" తోటా దొరబాబు"





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** ప్రజలకు వెన్నుపోటు పడడంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎవరు సాటి రారని సర్పంచ్ మాకాడ బాలరాజు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొయ్యూరులో నిత్యవసర సరుకుల దుకాణమును పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలరాజు దొరబాబు మాట్లాడుతూ పంచాయతీలో 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు 40 కుటుంబాలు ఉండగా వారందరికీ ఇంటికి వెళ్లి నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్రజలందరికీ సక్రమంగా సరుకులు అందాలనే సదుద్దేశంతో ఈ విధానాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగిందని వారు అన్నారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు టిడిపి ప్రభుత్వం పై విమర్శలు చేయలేక అధికారులు ఉన్నప్పుడు ప్రజలకు ఎటువంటి వెన్నుపోటు పొడిచారో అవి కూటమి ప్రభుత్వంపై నెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రాజధాని నిర్మాణం చేయలేక మూడు రాజధానులు గా మార్చి భూములు ఇచ్చిన అమరావతి రైతులను వెన్నుపోటు పొడిచింది జగన్మోహన్ రెడ్డి కాదా అని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో రోడ్లు అధ్వానంగా మార్చి గొడ్డలి పోటు పొడిచిన జగన్మోహన్ రెడ్డిని పేర్కొన్నారు. దసల వారీగా మద్యాన్ని అరికట్టతానని చెప్పి కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగా సరఫరా చేసి అనేకమంది ప్రజల చావుకు కారణమై వెన్నుపోటు గొడవ లేదని అన్నారు. అలాగే అసెంబ్లీ సాక్షిగా మహిళలను ఆ గౌరవ పరిచి కౌరవు సభకు మార్చింది జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. వైయస్సార్సీపి అధికారం చేపట్టకు ముందు పెన్షన్ 3000 చేస్తానని చెప్పి తీరా అధికారంలో వచ్చాక పెంచుకుంటూ పోతానని ప్రజల కు మోసం చేసి వెన్నుపోటు పొడవలేదని విమర్శించారు

# బ్రిలియంట్ హైస్కూల్ కు అన్ని అనుమతులతో ఏర్పాటు

## బ్రిలియంట్ హైస్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బి కుల్లాయప్ప



**యర్రగొండపాలెం జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని పుల్లలచెరువు రోడ్డులో గల పార్కులో ఏర్పాటు చేసిన బ్రిలియంట్ హైస్కూల్ కు విద్యాశాఖతో పాటు ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు ఉన్నాయని బ్రిలియంట్ హైస్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బి కుల్లాయప్ప (కేపీ) తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 129/2లో రిజిస్టర్ భూమిలో పంచాయితీ వారి అప్రూవల్ తీసుకొని బ్రిలియంట్ హైస్కూల్ ను నూతనంగా నిర్మించామని చెప్పారు. ప్రభుత్వం మరియు విద్యాశాఖ నుంచి బ్రిలియంట్ హైస్కూల్ నడుపుటకు తమకు అన్ని అనుమతులు ఉన్నాయని పేర్కొన్నారు. చక్కని వాతావరణంలో విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు పాఠశాల నందు ఏర్పాటు చేశామన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అయితే కొంత మంది వ్యక్తులు కావాలనే తమ పాఠశాలపై బురద చల్లడానికి తప్పుడు వార్తలు రాస్తున్నారని చెప్పారు. మా పాఠశాలకు గుర్తింపు లేదని, అనుమతులు రాలేదని దుష్ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తప్పుడు వార్తల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తక్కువ ఫీజుతో మంచి విద్యను అందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన మా బ్రిలియంట్ హైస్కూల్ ను ఆదరించాలని ఆయన తెలిపారు.


# శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేత


## విద్యుత్ శాఖ ఏఈ సూరిబాబు



**విశాలాంధ్ర జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** వేపాడ విద్యుత్ ఉపకేంద్రంలో 11కేవీ బల్లంకి ఫీడర్ నిర్వహణ పనులు నిమత్తం శుక్రవారం ఉదయం 8 గంటల నుంచీమధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ను,నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సూరిబాబు తెలిపారు. ఇ.పి.డి.సి.ఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్ బాబు ఆదేశాల మేరకు ఎం.సింగవరం, బల్లంకి,బానది, కే.అర్ పేట,కుంపల్లి, నరసన్నపేట, నీలకంఠరాజ పురం,చినగుడిపాల,పెదగుడిపాల, భర్తవానిపాలెం, రాయుడుపేట, బక్కునాయుడు పేట,నల్లబిల్లి, సంజీవమెట్ట, సంజీవపురం, గ్రామాలకి విద్యుత్ అంతరాయము కలుగుతుందని తెలియజేశారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం





**శ్రీశైలం జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** లోక కళ్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిణోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## బేస్ సంస్థ సహకారంతో
# కునుకూరులో రక్షిత మంచినీటి పథకం

## సర్పంచ్ "సాగిన ముత్యాలమ్మ", సంజీవ్





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** దశాబ్దాలుగా కలుషిత నీరు తాగి వ్యాధుల బారిపడుతున్న మారుమూల బూధ రాళ్ల పంచాయతీ కునుకూరు (పి వి టి జి) గ్రామానికి వెట్టకేలకు రక్షిత మంచినీటి పథకం బేస్ సంస్థ ఆధ్వర్యంలో సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ మాట్లాడుతూ గ్రామస్తులు మంచినీటి కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను బేస్ స్వచ్ఛంద సంస్థకు తెలియజేయడంతో మంచినీటి బోరును తీయడం జరిగిందన్నారు దానికి పంచాయతీ నిధులతో 12కుళాయిల ద్వారా మంచినీటి సదుపాయం కల్పించడం జరిగిందని సర్పంచి తెలిపారు. గతంలో మంచినీటికి కిలోమీటర్ దూరం నడిచి వెళ్లి తెచ్చుకోవలసిన పరిస్థితులు ఉండేవని నేటితో ఆ సమస్య పూర్తిగా తొలగిపోయినట్లేనని తెలిపారు ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యను ఎట్టకేలకు పరిష్కరించిన సర్పంచ్ సాగిన ముత్యాలమ్మకు వార్డు మెంబర్ సంజీవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కునుకూరు అంగన్వాడీ టీచర్, తో పాటు సత్యవతి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాతవరంలో సుపరిపాలనకు ఏడాది పండుగ చేసుకుందాం కార్యక్రమం

బాణసంచా కాల్చి సంబరాలు



**నాతవరం జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు నాతవరంలో బుధవారం సుపరిపాలనకు ఏడాది పండుగ చేసుకుందాం అనే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నాతవరం బస్టాండ్ వద్ద జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు దీపాలు వెలిగించి బాణసంచా కాల్చారు. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న శుభ సందర్భంలో ఒక పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమంకు తలపెట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా ఆనందోత్సవాలతో సుపరిపాలనకు ఏడాది ఉత్సవం చేపడుతున్నామని తెలియజేశారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చెప్పిన విధంగానే పెంచిన పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని, అన్నా క్యాంటీన్లు ప్రారంభించడమే జరిగిందని, గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు పూర్తయ్యాయని చెప్పారు. ఈ నెలలోనే తల్లికి వందనం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, తరువాత అన్నదాత సుఖీభవ కార్యక్రమం కూడా చేపట్టబోతున్నామని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి కార్యక్రమం చేసి చూపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ, నాతవరం మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, నాతవరం మండల జనసేన అధ్యక్షులు వెలగల వెంకటరమణ, జనసేన నాయకులు పోలుపర్తి శ్రీనివాసరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం కార్యక్రమంలో ముద్రగడ గిరిబాబు కామెంట్స్

కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్దాం

చంద్రబాబు కక్ష సాధింపు చర్యలతో పరిపాలన సాగిస్తారా

అభివృద్ధి పేరుతో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు

ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసింది ఏమిటి

సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ

ప్రజలకు కష్టాలే మిగిల్చారు

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేతులెత్తేసి అభివృద్ధి పేరుతో చంద్రబాబు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ధ్వజమెత్తారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెన్నుపోటు దినం కార్యక్రమం మాజీ మంత్రి పీఏసీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసం నుండి భారీ ఎత్తున వేల సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు నాయకులు బైక్ ర్యాలీ చేస్తూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ పార్లమెంట్ పరిశీలకులు దాట్ల సూర్యనారాయణ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కిర్లంపూడి నుండి భారీ ఎత్తున ప్రత్తిపాడు ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రత్తిపాడు లో అంబేద్కర్ విగ్రహానికి, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, పరిశీలకులు దాట్ల సూర్యనారాయణ రాజు, వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్తిపాడు తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ఎన్డీఏ కూటమిచరిత్ర సృష్టించిన రోజు. జూన్ 4

శ్రీశైల లం ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు


అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు. అని నారా చంద్రబాబు నాయుడు అన్నారు

సైకో పాలనకు అంతం పలికి.ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజు...

ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు....

ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు.

పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు..






**శ్రీశైలం జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నాం. ప్రజల ఆశలు, ఆకాంక్షల నెరవేర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి...సంక్షేమాన్ని అందిస్తూ... అభివృద్ధి పట్టాలెక్కించాం. రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నాను. వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మాట ఇస్తున్నాము. విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు, ధన్యవాదాలు.

## పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లాలో నిరంతర పర్యవేక్షణ

కామారెడ్డి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** పశువుల అక్రమ రవాణాలను నియంత్రించేందుకు చెక్ పోస్టులను బుధవారం కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారుపశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లాలో నిరంతర పర్యవేక్షణ..చెక్పోస్ట్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలు తనిఖీ చేయాలి..కామారెడ్డి జిల్లాలో పశువుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘన్పూర్ చెక్‌పోస్ట్, భిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టోల్‌ప్లాజా, బస్వాపూర్ చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లాలో నిరంతర పర్యవేక్షణ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. చెక్పోస్ట్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలు తనిఖీ చేయాలని సూచించారు రాత్రి సమయంలో తప్పకుండా టార్చ్ లైట్ ఉపయోగించాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా సరిహద్దుల్లో మొత్తం ఏడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, వీటిలో 24%ఇ%7 నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. పోలీసు శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీ, వాహనాల ఎంట్రీ రికార్డుల పరిశీలనను స్వయంగా పరిశీలించి, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి తగిన సూచనలు చేశారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పశువుల రవాణా విషయంలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ముందస్తు చర్యగా ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# యానం న్యూ బస్టాండ్



ముస్సిపాలిటీ లాడ్జిలో పేకాటలు మామూళ్లు మత్తులో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, పోలీసులా??.



**యానాం జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** పోలీస్ స్టేషన్ కి కూతవేటి దూరంలో యానాం రాజీవ్ గాంధీ బస్ కాంప్లెక్స్ మున్సిపల్ లాడ్జిలో పేకాట-క్లబ్ నిర్వహిస్తూ లక్షలాది రూపాయల చేతులు మారుతున్న వైనం..కొన్ని నెలలుగా మున్సిపల్ లాడ్జిని కేంద్రంగా చేసుకొని యానాం-కాకినాడ- రాజమహేంద్రవరం-రామచంద్రపురం- మండపేట-విజయవాడ-వైజాగ్-హైదరాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన సుమారు 100మంది పేకాటరాయుళు మున్సిపల్ లాడ్జిలో పేకాట-క్లబ్ ని ఎన్నోరోజులుగా యానం నియోజకవర్గానికి చెందిన ఓ సీనియర్ పాత్రికేయులు ఎంతో అనుభవజ్ఞులైన పత్రిక విలేఖరి పాత్రికేయుడనని చెప్పుకునే లంక బంగారం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని గుసగుసలాడుకుంటున్న ప్రజలు... గుట్టుచప్పుడు కాకుండా పోలీసులకి- మున్సిపల్ అధికారి ఖండవల్లి రామకృష్ణకు, తదితర అధికారులకు మామూళ్లు ఇస్తుండటంతో మున్సిపల్ లాడ్జిలో పేకాట నేటివరకు సాఫీగా సాగిపోతుందని వాపోయిన నివాసిత ప్రజలు-ప్రయాణికులు న్యూబస్టాండ్ లో మున్సిపల్ లాడ్జి ఉండటంతో బస్సులు-ప్రయాణికుల హడావుడితో అధికసంఖ్యలో ఉండటంవల్ల పేకాటరాయుళ్లు వచ్చినా-ఎవరికి తెలియదనే ఈ-లాడ్జినే ఎన్నుకున్న పేకాట రాయుళ్లు.పోలీసులు పట్టించుకోకపోవడం మరియు అధికారులకు మామూళ్లు వారి- అందడంతో మున్సిపల్ లాడ్జిలో పేకాట రాయుళ్లు పేకాట ఆడుతున్నా చూసి- చూడనట్టుగా మున్సిపల్-పోలీస్- తదితర అధికారులు వ్యవహరించే తీరుతెన్నులపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు. అర్ధరాత్రులు పేకాటలు నిరాటంకంగా సాగిపోతుండటంతో సోషల్ యాక్టివిస్ట్ సుంకర కార్తీక్ ఇంచార్జ్ మున్సిపల్ కమిషర్ ఖండవల్లి రామకృష్ణకు ఫోన్ చేయగా స్పందించలేదని వెంటనే యానం పోలీస్ కార్యాలయానికి ఫోను చేయగా వారు వచ్చేసరికే పేకాట రాయుళ్లు పారిపోయారని సుంకర కార్తీక్ తెలిపారు. ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణకు మున్సిపల్ లాడ్జిలో పేకాట ఆడుతున్నారని రాత్రి సమాచారం ఇస్తే ఉదయం వెళ్లిచూస్తే అక్కడ పేకాట రాయుళ్లు లేరని దొంగలుపడ్డ 6 నెలలకు కుక్కలు మొరిగినట్టు ఉదయం లాడ్జికి వెళ్లి చూస్తే పేకారాయుళ్లు ఉంటారా?? ఖండవల్లి రామకృష్ణ అధికారా? అని కార్తీక్ తెలిపారు. ఖండవల్లి రామకృష్ణకు ప్రజా-సమస్య ఇది-అని ఈఅధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదుచేస్తే కనీసం స్పందించనైనా స్పందించని అధికారి రామకృష్ణ అని ప్రజలు అంటున్నారు.. మున్సిపల్ లాడ్జిలలో పేకాటలేకాదు యానాం నియోజకవర్గంలో ఏ-అసాంఘిక కార్యక్రమాలు జరిగినా నాకు మామూళ్లు వస్తే చాలు అన్నట్టుగా ఈ అధికారి ఖండవల్లి రామకృష్ణ వ్యవహరిస్తున్నాడా?? అని గుసగుసలు వినిపిస్తున్నాయి... మాజీ ఎమ్మెల్యే మల్లాడి చెప్పు చేతల్లో పనిచేస్తున్న మహానుభావుడు రామకృష్ణ అని,ప్రజా సమస్యలపై పదేపదే ఈ అధికారికి ప్రజలు ఫిర్యాదుచేస్తే ఫిర్యాదు చేస్తున్న వ్యక్తులపైనే పోలీసు కేసుపెట్టిన మహానుభావుడు రామకృష్ణ అని ఈ అధికారిపై మండిపడుతున్న ప్రజలు..అయితే యానం నియోజకవర్గంలో చాలా లాడ్జిలలో అసాంఘిక కార్యక్రమాలు మరియు పేకాటలు ఆడుతున్నా పోలీసులు లంచాలకు అలవాటు పడి పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.ప్రజలు ఎక్కడైనా పేకాటలు జరుగుతున్నాయని పోలీసు-సంబంధిత అధికారులకు ప్రజలు చెబితే పోలీసు మరియు అధికారులే పేకాటరాయుళ్లకు ముందుగా సమాచారం ఇస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి..ఏది ఏమైనా చట్టవ్యతిరేక కార్యక్రమాలు యానాం నియోజవర్గంలో ఎక్కడ జరిగినా పోలీసు మరియు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. దీనిపై సమగ్రవిచారణ జరిపి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరారు.

## పల్లే వదిలిపోతున్న ప్రజలు, ఆర్థిక వ్యవస్థ క్షీణత..!





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** ఇంట్లో వీధుల్లో కనిపించనిప్రజలు. పల్లే సంస్కృతి, సాంప్రదాయాలకు వ్యవసాయ రంగానికి అనుకూలంగా ఉండేది. స్వచ్ఛమైన గాలి, కల్మషం లేని మనుషులు ఆరోగ్యానికి అనుకూలమైన ప్రాంతంగా ఉండేది. కానీ ప్రస్తుతం కార్పొరేట్ సంస్థల మాయాజాలంతో న్యూక్లియర్స్ ఫ్యామిలీ ఏర్పాటు దిశగా అడుగులు పడడంతో వేలాది మంది యువత పల్లె ప్రాంతాన్ని ఖాళీ చేసి పట్టణ ప్రాంతానికి వలసలు వెళ్తున్నారు. పల్లె క్షీణిస్తు, నిరసించి పోయే పరిస్థితికి తీసుకువచ్చినారు ఈ పాలకులు. ఈ పరిస్థితికి ప్రధాన కారణాలు:- (1) జిల్లా ప్రజల అవసరాలకు తగిన విధంగా జిల్లా యాక్షన్ ప్లాన్ రూపొందిస్తారు జిల్లాలో ఉండే ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సంయుక్తంగా దీని ప్రకారం కేటాయించబడిన డబ్బులు జిల్లాలోనే వినియోగించకపోవడంతో జిల్లాలో ఉత్పత్తి సామర్థ్యం తగ్గిపోతూ డబ్బు చలామణి జిల్లాలో తగ్గిపోతుంది దీనివల్ల జిల్లా ఆర్థిక పరిస్థితి దెబ్బతిని పోతుంది. జిల్లా యాక్షన్ ప్లాన్ ప్రకారం రైతుల సంక్షేమం కోసం వినియోగిస్తున్న డబ్బు 50,60 శాతం మాత్రమే రైతులకు అందిస్తున్నారు. ఇతర అవసరాలైన ఇంటి నిర్మాణాలు. విద్య, వైద్యం ఆర్థిక భారంగా మారినవి కార్పొరేట్ సంస్థల పుణ్యం వల్ల. దీనిని నియంత్రించవలసిన పాలకులు నియంత్రించకపోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడితు దుర్భర జీవితం గడుపుతున్నారు. పల్లె ప్రాంతాలను ఖాళీ చేస్తూ పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్లడం వల్ల కల్తీ సామ్రాజ్యం విచ్చలవిడిగా పెరిగిపోయింది స్వచ్ఛమైనటువంటి పదార్థాలు తినలేని పరిస్థితి. యువత హైదరాబాద్, బెంగళూరు, పూణే వంటి నగరాలకు వెళ్లిపోతున్నారు. వాళ్ల తల్లిదండ్రులు కూడా వారితో కలిసి అక్కడికి మకాం మార్చుతున్నారు. పల్లె ప్రాంతాల్లో ఆరోగ్య సదుపాయాల లోపం వృద్ధులు, దీర్ఘకాలిక రోగులు ఆరోగ్య పరిరక్షణ కోసం నగరాలకు వలస వెళ్తున్నారు. విద్యా రంగం బలహీనత. ఇంటర్నేషనల్ స్కూల్స్, ప్రైవేట్ కాలేజీలు, ప్రొఫెషనల్ ఇన్స్టిట్యూషన్లు లేవు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఇతర పట్టణాలకు మారుతున్నారు.లిరియల్ ఎస్టేట్ మాఫియా.

**సామాజిక, ఆర్థిక దుష్పరిణామాలు:** స్థానిక కిరాణా, హోటల్స్, స్కూల్స్, ఆటోలు, ట్యాక్సీలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు దెబ్బతిన్నాయి. ప్రముఖ వీధులూ కూడా నిశ్శబ్దంగా మారిపోయాయి %-% కదలికల లేని ప్రాంతాలుగా మారాయి. పల్లేలొ జనాభాలో గణనీయంగా తగ్గుదల %-% కేవలం వృద్ధులు మాత్రమే ఉండే ప్రాంతాలుగా మారిపోతున్నాయి.

**తక్షణ చర్యలు అవసరం:** ఉద్యోగావకాశాలు పెంచే పరిశ్రమల ప్రారంభం. సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలి. పరిశ్రమలకు అవకాశం కల్పించాలి స్థానికంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి నిర్మాణ రంగం కుదేలు అవటం వలన దానిపై ఆధార పడి జీవిస్తున్న సగటు జీవి జీవితం అతలా కుతలం. నూతన కంపెనీలకు భూములు, పన్ను రాయితీలు. ప్రముఖ స్కూల్స్, కాలేజీలను ప్రోత్సహించాలి. పర్యాటక, రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు కల్పించాలి.రాజకీయ నాయకులు %-% పార్లమెంటు, శాసనసభ సభ్యులు %-% ప్రత్యేక దృష్టి పెట్టాలి.

**ముగింపు:** ఈ దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అలాంటి పల్లెలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది. ఇంకా ఆలస్యం అయితే,.. కొమ్మలు, ఆకులు లేని పక్షంలో కిరణ జన్య సంయోగ క్రియ జరగకుండా మొదలు కూడా ఎండి కుశించుకొని పోతుంది అనే వాస్తవాన్ని గమనించాలిలిఈ తుది అవకాశాన్ని లిపల్లేకు జీవం పోసేలా, పల్లె వాతావరణం పచ్చగా ఆరోగ్యకరంగా ఉండేలా %-% ప్రభుత్వం , ప్రజా ప్రతినిధుల చొరవతొ మార్గదర్శకాలు తయారు చేయాలి. పల్లె జీవితానికి జవసత్వాలు నింపాలి.

## సకాలంలో బ్యాంకరులు ప్రజలకు రుణాలు అందించాలి







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ అధ్యక్షతన బుధవారం డిసిసి/డి ఎల్ ఆర్ సి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా బ్యాంకులవారీగా, వివిధ సంక్షేమ శాఖల వారీగా స్వయం ఉపాధి, ఎస్ హెచ్ జి , వ్యవసాయ తదితర రుణాల లక్ష్యాలు, వాటి ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట రుణాలు, విద్య రుణాలు, బ్యాంకు లింకేజీ మహిళా రుణాలు, శ్రీనిధి రుణాలు, స్వయం ఉపాధి రుణాలను సకాలంలో మంజూరు చేసి జిల్లా ఆర్థిక అభివృద్ధిలో బ్యాంకర్లు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. డిఆర్డిఏ వారు మహిళా స్వయం సహాయక సంఘాల రుణాల లక్ష్యాలను సకాలంలో సాధిస్తూ, స్వయం సహాయక సంఘాల నుండి రుణ బకాయిలను త్వరగా వసూలు చేయాలని ఆదేశించారు. యువకులకు, లబ్ధిదారులకు, నిరుద్యోగులకు జిల్లా పారిశ్రామిక కేంద్రం ద్వారా అందజేసే రుణాల వివరాలపై అవగాహన కల్పిస్తూ వివిధ బ్యాంకులలో పెండింగ్ లో ఉన్న రుణాల మంజూరు త్వరగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిఎం డిఐసి లాలు నాయక్ ను ఆదేశించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాల మంజూరు త్వరగా అయ్యేలా బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా 8204.51 కోట్ల రూపాయల వార్షిక ప్రణాళికను విడుదల చేశారు. వాటిలో ప్రాధాన్యత రంగానికి 6993.58 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు 1210.93 కోట్ల రూపాయల కేటాయించారు. 5666.20 కోట్ల రూపాయలతో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, ఎల్డియం చంద్రశేఖర్, డిడిఎం నాబార్డ్ ప్రవీణ్, ఆర్.బి.ఐ ఏజీఎం రెహమాన్, డిఆర్డిఎ ఏపిడి మురళీకృష్ణ, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వ సహకారంతో వాణిజ్య పంటలను సాగు చేస్తున్నాను



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామంలో దళిత రైతు వాణిజ్య పంటలను సాగుచేస్తూ అధిక లాభాలను పొందుతున్నాడు. ఈ విషయమై ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగల రాజేశ్వరరావు మాజీ ఎంపీపీ అనుముల రాజయ్య బీసీ నాయకులు సాయ గౌడ్ గారు తన వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించాలని రైతు రాజు కోరారు.ఆయన కోరిక మేరకు బుధవారం ఉదయం వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి రైతు చేస్తున్న కృషిని అభినందించారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే నానుడ్ని నిజం చేసిన రైతును చూసి నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగా కార్యకర్తగా దీర్ఘకాలిక పంటలను సాగు చేస్తూ లాభాలు రాక నిత్యం అనేక బాధలతో రాజు కాలం వెళ్లదీసేవాడు. అయితే కెసిఆర్ ప్రకటనకు స్ఫూర్తి పొందిన రాజు 90 శాతం సబ్సిడీపై పాలీ హౌస్ పొంది తన పంట చేన్లో నిర్మించుకున్నాడు. ఆనాటి నుండి వాణిజ్య పంటలను సాగు చేయడం ప్రారంభించారు. పాలీ హౌస్ కాకుండా తనకున్న ఎనిమిది ఎకరాల పంట పొలాల్లో ఇతర పంటలను సాగు చేయడం మానేసి వాణిజ్య పంటలైన టమాట సాగుచేసి అధిక లాభాలను పొందుతున్నానని తెలిపాడు.ఆయన వ్యవసాయం చేయడమే కాకుండా తనకు మిత్రులైన పలు గ్రామాల్లోని యువకులను కూడా ప్రోత్సహించి వాణిజ్య పంటలు సాగు చేయాలని ఒక మార్గదర్శక మారడం అభినందనీయమని మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు అన్నారు.ఇప్పుడు మండలంలోని ఏ గ్రామానికి వెళ్లిన టమాటా రాజు అని పేరు తెచ్చుకున్న యువకుడు జోరుగా పంటలు పండిస్తున్నారు. యువకులు వ్యవసాయని నమ్ముకొని వాణిజ పంటలు సాగు చేసి పలువురికి ఉపాధి కల్పించాలని రాజు ఈ సందర్భంగా తెలిపారు. తన వ్యవసాయ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన టిఆర్ఎస్ నాయకులకు చూపించి ఏ విధంగా సాగు చేస్తున్న విధానాన్ని వివరించారు. మండలంలోని యువకులు వ్యవసాయం వైపు దృష్టి పెట్టి రాజును ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు కోరారు. ఏది ఏమైనా కెసిఆర్ స్ఫూర్తితో తెలంగాణలో వ్యవసాయ రంగమే పూర్తిగా మారిపోయింది అని యువకుడైన రైతు రాజు వివరించారు.

## నా భూమి నాకు ఇప్పించండి సారు







**బెల్లంపల్లి జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని పాత బెల్లంపల్లి శివారులో గల శంకరమ్మ భూమీ సర్వే.నంబర్ 307 లో9 ఎకరాల భూమి ఆమెకు ఉండగ అందులో అక్రమంగా ఇత్తనేని తిరుపతి, అతని భార్య అలాగే కాంగ్రెస్ నాయకుడు కారుకూరి రాంచందేర్,రాగంశెట్టి రవిలు గత కొన్ని సంవత్సరాలనుండి నా భూమి పై కన్నేసి నన్ను మానసికంగా నష్టాపెడుతున్నారు.అలాగే గతంలో కాంగ్రెస్ నాయకుడు కారుకూరి రాంచెందర్ నేను ఆడదాన్ని అని చూడకుండా తన ఇంటిముందున్న కరెంట్ స్తంబానికి కట్టేసి తన అనుచరులతో కొట్టించాడు. పోలీస్ స్టేషన్ వెళ్లి చెప్పుకుంటే చంపేస్తామని బెదిరించారు.అపుడు నేను బయపడి పోలీస్ వారికీ పిర్యాదు చేయలేక పోయాను.బుధవారం నా భూమిని ట్రాక్టర్ పెట్టి దున్నుతుండగా శంకరమ్మ వెళ్లి నా భూమిని మీరు ఎందుకు దున్నతున్నారని అడగగా అక్కడే ఉన్న కొంతమంది కారుకూరి రాంచెందర్ అనుచరులు నాపై దాడికి ప్రయత్ని%శీ%చరన్నారు.ఈ సందర్బంగా శంకరమ్మ మాట్లాడుతూ...నా భూమిలోకి దర్జన్యంగా కారుకూరి రాంచెందర్ అండదండలతో గత కొన్ని రోజులుగా నన్ను సంపుతామని బెదిరిస్తూ నా భూమిలో దర్జన్యంగా ట్రాక్టర్ పెట్టి దున్నిస్తుండగా నేనువెళ్లి అడ్డుకున్నాను, అడ్డుకున్నందుకు నాపై దాడికి దిగరన్నారు.అలాగే ఇట్టి భూమి విషయంలో పలు మార్లు పోలీస్ స్టేషన్ వెళ్లి పిర్యాదు చేసిన కూడా నాకు ఏలాంటి న్యాయం జరగటం లేదని ఆమె వెల్లడించింది.అలాగే తనకు కాంగ్రెస్ నాయకుడు కారుకూరి రాంచంధర్,అతని అనుచరులు తిరుపతి,రవిల నుండి ప్రాణహాని ఉందని తనకు న్యాయం చేయాలనీ లేని యెడల నాకు చావే శరణ్యమని,ప్రభుత్వం అలాగే బెల్లంపల్లి ఎమ్మెల్యే తనకు తగు న్యాయం చేయాలనీ వేడుకుంది...

# కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలి

జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్..

శాంతియుత సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.

నిబంధనలు పాటించాలి... పోలీసులకు సహకరించాలి.

చట్టం ముందు అందరూ సమానులే , చట్టాలకు లోబడి ఉండాలి.

సోషల్ మిడియాలో వచ్చే వదంతులను నమ్మకూడదు.








**కర్నూల్ క్రైమ్ జోన్ జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** ప్రజలు కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో శాంతియుత సమావేశం నిర్వహించారు. ఈ నెల 7 వ తేదిన బక్రీదు పండుగ సంధర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కర్నూలు నగరంలోని వివిధ వర్గాలకు చెందిన సామాజిక మత పెద్దలతో జిల్లా ఎస్పీ గారు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ... ప్రజలు కుల, మతాలనే బేధం లేకుండా భక్తి ప్రపత్తులతో అధ్యాత్మిక వాతవరణంలో పండుగలను జరుపుకోవాలన్నారు. అందరూ కలిసి మెలిసి సోదర భావంతో శాంతియుతంగా ఉండాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులే, చట్టాలకు లోబడి ఉండాలన్నారు. చట్టాలను గౌరవించాలన్నారు. ఒకరినొకరు గౌరవించుకోవాలన్నారు. చట్టాన్ని చేతుల్లోకి చేతుల్లో తీసుకోకుండా సమాచారం ఇస్తే పోలీసుల పరంగా న్యాయం చేస్తామన్నారు. పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. కర్నూలు జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా కొనసాగుతుందన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే డయల్ 100 కి గాని, స్ధానిక పోలీసులకు గాని తెలియజేయాలన్నారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతను పటిష్టం చేస్తామన్నారు.

**అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ...**

సుహృద్భావ వాతావరణం కల్పించడం కోసం కృషి చేయాలన్నారు. సమయస్పూర్తితో ఉండాలన్నారు. వదంతులు నమ్మకూడదన్నారు. సమాజంలో అందరూ సమిష్టి గా ఉంటూ బక్రీదు పండుగ, త్వరలో వచ్చే వినాయకచవితి పండుగలను ప్రశాంతవాతావరణంలో జరుపుకుంటూ పోలీసులకు సహకరించాలన్నారు. కర్నూలు తాలుకా పోలీసు స్టేషన్ పరిధిలోని బాలజీ నగర్ %-% స్టాంటన్ పురం మధ్యలో ఒక పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు చేయాలని మత పెద్దలు జిల్లా ఎస్పీ కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు ఇంచార్జ్ డిఎస్పీ శ్రీనివాసాచారి, మత పెద్దలు, ప్రభుత్వ ఖాజీ మౌలానా షేక్ అబ్దుల్ సలాం, మౌలానా సయ్యద్ జాకీర్ అహమ్మద్ రషాధి, సందడి చంద్రశేఖర్, గోరంట్ల రమణ, ఇంథియాజ్ ఖాన్ , షాన వాజ్, సిఐలు... తేజమూరి, కేశవరెడ్డి, రామయ్యనాయుడు, నాగరాజా రావు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు









నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

యస్ఏపి క్యాంపు బైపాస్‌పై వాహనాల ప్రయాణం

**కర్నూల్ కార్పొరేషన్ జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** నగర పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. బుధవారం ఆయన యస్ఏపి క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో అధికంగా ట్రాఫిక్ ఉండే బళ్ళారి చౌరస్తాలో వాహనాల రద్దీని నియంత్రించాలనే రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు, యస్ఏపి క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. 130 మీటర్ల బైపాస్ రహదారి నిర్మాణం నిర్మించి, యస్ఏపి క్యాంపు అంతర్గత రహదారికి అనుసంధానం చేసి, హైదరాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలను ఇంటర్ నేషనల్ ఫంక్షన్ సమీపంలో నుండి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోకి చేరుకునేలా చర్యలు చేపట్టామన్నారు. తద్వారా బళ్ళారి చౌరస్తాలో ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. రూ.85 లక్షలతో పనులను చేపట్టామని, ఇప్పటికే డబ్ల్యూబియం రహదారి పూర్తి అయిందని, మధ్యనున్న గేటును సైతం తొలగించడం జరిగిందన్నారు. బుధవారం నుండి వాహనాల ప్రయాణం మొదలైందని, త్వరలో బైపాస్ రహదారి పనులు పూర్తి చేస్తామన్నారు. అంతకుముందు బుధవారపేట, సి.క్యాంపు రైతుబాజార్, అశోక్ నగర్, తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. 15వ వార్డు బుధవారపేట మైదానంలో రూ.40 లక్షలతో చేపట్టిన సుందరీకరణ పనులను పరిశీలించారు. మొక్కలు, నడకబాట, వ్యాయమ పరికరాల పనులు పూర్తి అయ్యాయని కమిషనర్ తెలిపారు. అలాగే మారెమ్మ గుడి దగ్గర ప్రధాన మురుగు కాలువ వద్ద ప్రజలు వ్యర్థాలు వేయకుండా రక్షణ వలయం ఏర్పాటు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. రైతు బజార్ నందు ర్యాంపు, రేకు షెడ్డు పనులను చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఆనంద్ థియేటర్ హంద్రీ నదిలో వ్యర్థాలు తొలగించాలని, ఒడ్డున పచ్చదనం పెంపొందించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈలు మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, బిల్డింగ్ ఇంస్పెక్టర్ అంజాద్ బాష, పారిశుధ్య తనిఖీదారులు అనిల్, రమేష్, టిపిఈలు మహేష్, రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళలను ఆదుకునేలా క్షేత్ర స్థాయిలో వ్యవస్థను బలోపేతం చేయాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు టౌన్ జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళలను ఆదుకునేలా క్షేత్ర స్థాయిలో వ్యవస్థను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు.. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం అమలు చేస్తున్న వన్ స్టాప్ సెంటర్,మహిళా హెల్ప్‌లైన్, నారీ అదాలత్, శక్తి సదన్ తదితర కార్యక్రమాల అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు..క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళలను ఆదుకునేలా జిల్లా హెడ్ క్వార్టర్ లోనే కాకుండా డివిజనల్, మండల హెడ్ క్వార్టర్ లో ఈ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఇందుకోసం అంగన్వాడి వర్కర్ల సేవలతో పాటు మహిళా పోలీస్ ల సేవలను కూడా వినియోగించుకోవాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు.. వన్ స్టాప్ సెంటర్ లో అందించే సేవలకు సంబంధించి రిజిస్టర్ లు ఖచ్చితంగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. వన్ స్టాప్ సెంటర్ భవన నిర్మాణం అసంపూర్ణంగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే ఎస్టిమేట్స్ రూపొందించి తనకు పంపాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు. మహిళా హెల్ప్‌లైన్, నారీ అదాలత్, బేటి బచావో బేటి పడావోగురించి ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు.. శక్తి సదన్ కి సంబంధించి వొకేషనల్ ట్రైనింగ్ తీసుకున్న మహిళలకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమల శాఖ సమన్వయంతో పరిశ్రమలతో టై అప్ చేయాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు..అక్కడ ఉన్న మహిళలను అందర్నీ ఎస్ హెచ్ జీ గ్రూప్ ల్లో చేర్పించాలన్నారు. అదే విధంగా ఏ ప్రభుత్వ పథకం ద్వారా అర్హత ఉందో, ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో పరిశీలించి, ఆ స్కీముల్లో ఈ మహిళలను చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఐసీడీఎస్ పీడీని ఆదేశించారు. ఏ విధంగా వీరికి ఉపాధి కల్పించి సాయం చేయవచ్చో చూడాలన్నారు. ఇందుకోసం ఒక కో ఆర్డినేటర్ ఏర్పాటుచేసి వీరికి హెల్ప్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఐసీడీఎస్ పీడీని ఆదేశించారు..అదే విధంగా జిల్లా ఉపాధి కల్పన అధికారి ద్వారా కూడా అర్హులైన మహిళలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శిశు సంక్షేమ మహిళా అభివృద్ధి అధికారులకు ప్రభుత్వం మహిళల కొరకు అమలు చేస్తున్న అన్ని పథకాలపై అవగాహన కలిగి ఉండి, క్షేత్ర స్థాయిలో మహిళలకు తెలియచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ ద్వారా సర్వీస్లకు సంబంధించి రిజిస్టర్ లు ఖచ్చితంగా మెయింటైన్ చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు... పరిహారం కేసులను పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు కలెక్టర్ కార్యాలయానికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఐసిడిఎస్ పిడి నిర్మల, డిఎంహెచ్వో డాక్టర్.శాంతి కళా, సెట్కూరు సీఈవో వేణుగోపాల్, విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ , ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# నగరంలో 2.38 లక్షల మందికి యోగా శిక్షణ





నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ



**కర్నూల్ కార్పొరేషన్ జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** నగరంలోని 137 సచివాలయాల పరిధిల్లో 2,38,192 మంది పౌరులకు, మూడు విడతల్లో ఉచిత యోగా శిక్షణ ఇస్తున్నట్లు నగరపాలక అదనపు ఆర్జీవి కృష్ణ తెలిపారు. బుధవారం బిర్లా కాంపౌండ్‌లోని ఖానా ఖజానా వద్ద అదనపు కమిషనర్ 'స్ట్రీట్ యోగా'లో పాల్గొని, ఆసనాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమాలను, నగరంలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరంలో 2,19,377 లక్షల మందిని యోగా యాప్‌లో నమోదు చేసి ఉచిత శిక్షణ ఇవ్వాలని ఆదేశించగా, ఆ సంఖ్యకు దాటి 2,38,192 మంది యోగా ఉచిత శిక్షణకు నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. వారందరికీ ఆయా సచివాలయ పరిధిలో కార్యదర్శుల ద్వారా మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామని, తొలి దశ ప్రక్రియ ఇప్పటికే జరుగుతుందని చెప్పారు. వారంలోగా 2.38 మందికి శిక్షణ పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా యోగా యాప్‌లో నమోదు చేసుకున్న వారంతా ఈ నెల 21న నగరంలో నిర్వహించనున్న మెగా యోగా డే కార్యక్రమంలో పాల్గొనాలని అదనపు కమిషనర్ కోరారు. అనంతరం లక్ష్మీపురం, ముజఫర్ నగర్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను అదనపు కమిషనర్ అకస్మిక తనిఖీ చేశారు. హాజరు పట్టిక పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయా ప్రాంతాల్లో మెరుగైన పారిశుద్ధ్యం అందించేందుకు కృషి చేయాలని, ఫిర్యాదులు రానీయకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, యోగా సంఘం కార్యదర్శి అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి పిలిచిన ఇస్తాము..?

-నిబంధనలు మాకు వర్తించవు..?

-మమ్మల్ని ఎవరు ఏమి అనరు.. ప్రశ్నించారు.?




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్ పట్టణం బస్ డిపో వెనుక ఉన్న ప్రీమియర్, బార్ నిబంధనలను తొక్కేస్తూ అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచి, రికార్డును సృష్టిస్తున్నారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులు, పోలీసులు మమ్మల్ని ఎవరు అడగరు, ప్రశ్నించారనే ఉద్దేశంతో అర్ధరాత్రి వరకు బార్ తెరిచి ఉంచుతున్నారు. ఏరాత్రైనా ప్రీమియర్ బార్ తెరిచి ఉంటుంది, బార్ లో ఉన్న లిక్కర్ను బయటకు ఇవ్వవద్దని నిబంధన ఉన్న ప్రీమియర్ బార్ వారు లిక్కర్ను బయటకు ఇవ్వడం వల్ల బహిరంగ ప్రదేశాల్లో త్రాగుతున్నారు.మద్యం మత్తులో యువత మాట పెరిగి గొడవలు జరిగే ఆస్కారం ఉంది. ఎలాంటి సంఘటనలు జరగకముందే సంబంధిత ఎక్సైజ్ అధికారులు, పోలీసులు ప్రీమియర్ బార్ పై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, యువత తల్లిదండ్రులు కోరుతున్నారు.

# భిక్షాటన కోసం రెండేళ్ల బాలుడి కిడ్నాప్.. మూడు గంటల్లోనే ఛేదించిన పోలీసులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** భిక్షాటన చేసేందుకు రెండేళ్ల బాలుడిని కిడ్నాప్ చేసిన ఓ జంట చివరికి పోలీసులకు చిక్కి కటకటాలపాలైంది. కిడ్నాప్? ఘటన కామారెడ్డి పట్టణంలో బుధవారం చోటుచేసుకోగా పోలీసులు మూడు గంటల్లో కేసును ఛేదించారు. కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. భిక్కనూరుకు చెందిన మక్కాల అనే వ్యక్తి భార్యా పిల్లలతో కామారెడ్డిలో భిక్షాటన చేస్తుంటాడు. రోజూ మాదిరిగానే మంగళవారం భిక్షాటన అనంతరం రాత్రి సిరిసిల్ల రోడ్డులో ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్ద నిద్రించారు. అర్ధరాత్రి లేచి చూసేసరికి తమ కుమారుడు హర్షిత్ కనిపించకపోయేసరికి బుధవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఏఎస్పీ ఆధ్వర్యంలో సీఐ, ఎస్సైలు మూడు బృందాలుగా సీసీ కెమెరాల ద్వారా గాలింపు చర్యలు చేపట్టారు. ఓ జంట బాబును ఎత్తుకెళ్లినట్లు గుర్తించిన పోలీసులు వారిని కామారెడ్డి రైల్వే స్టేషన్ వద్ద బాబుతో భిక్షాటన చేస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. కిడ్నాప్ చేసిన జంట దోమకొండకు చెందిన పల్లపు రాజు, పల్లపు శారదగా పోలీసులు గుర్తించారు. అనంతరం వారిని అరెస్ట్? చేసి రిమాండ్?కు తరలిస్తున్నట్లు ఏఎస్పీ తెలిపారు. మూడు గంటల్లో బాబు కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులను ఏఎస్పీ అభినందించారు. సమావేశంలో సీఐ చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ ఎస్సై శ్రీరాం, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు ఇలియాస్ కు సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ పట్టణ అధ్యక్షులు సీతారాం మధు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూలబోయిన రమేష్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, అధ్యక్షులు అనంత రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులను కలిసి శాలువతో సన్మానం చేశారు. కార్యదర్శి శ్రీకాంత్, ఐరన్ నరసయ్య, సిద్ధారెడ్డి, గోపాల్ రెడ్డి నర్సారెడ్డి, అబ్రబోయిన స్వామి, నల్లపు శ్రీనివాస్, శంకర్ రెడ్డి, ఎల్లం కొండ అంజము, నాల%శీ% వెంకటేశం, నరేష్,నిమ్మ బాలరాజ్, రాజు, కొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

# చాముండేశ్వరి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో 8 తేదీన శ్రీ చాముండేశ్వరి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి రావాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీకి ఆహ్వాన పత్రిక ఆలయ కమిటీ ప్రతినిధులు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు అనంతరెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి,జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, సీతారాం మధు, తాటిపల్లి శ్రీకాంత్ ఐరన్ నరసయ్య ,గోపాల్ రెడ్డి శంకర్ రెడ్డి, నర్సారెడ్డి, నల్లపు శ్రీనివాస్ పూల బోయిన రమేష్, ఎల్లం కొండ ఇంజం నాల వెంకటేశం నరేష్ నిమ్మ బాలరాజు రాజు కొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కాలనీ 401/66 సర్వేనెంబర్ అసైన్డ్ భూమే

-కొందరు వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టించారు..

-తాసిల్దార్ సత్యనారాయణ..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్ పట్టణం జర్నలిస్ట్ కాలనీ 18వ. వార్డులోని 401/66 సర్వేనెంబర్ భూమి అసైన్డ్ భూమేనని తాసిల్దార్ సత్యనారాయణ బుధవారం తేల్చి చెప్పారు. అసైన్డ్ భూమిని కబ్జా చేసుకునేందుకు కొందరు వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టించుకుని ఇండ్ల నిర్మాణం చేపడుతున్నారన్నారు.ఈ విషయంపై గత సంవత్సరం నవంబర్ 16న. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి ఫిర్యాదు చేయడంతో అప్పటి తాసిల్దార్ గజానంద్, మున్సిపల్ కమిషనర్ రాజుతో కలిసి పరిశీలించి అసైన్డ్ భూమి అని బోర్డును పెట్టాలని సూచించారు. ఎమ్మెల్యే చెప్పిన గజానంద్ ఎలాంటి బోర్డును ఏర్పాటు చేయలేదు. ఎమ్మెల్యే ఒత్తిడి కారణంగా కమిషనర్ రాజు 19న. నల్లగొండ రాజేందర్, నరసయ్య లకు నోటీసులు జారీ చేశారు. కబ్జాదారులు ఎలాంటి వివరణ ఇవ్వకుండా నిర్మాణం పనులను కొనసాగించారు. ప్రస్తుత తాసిల్దార్ సత్యనారాయణ జర్నలిస్టు కాలనీ సర్వేనెంబర్ 401/66 అసైన్డ్ భూమేనని తేల్చి చెప్పారు. ఈ సర్వే నెంబర్ కు సంబంధించిన పత్రాలు నకిలీ వేవని కమిషనర్ రాజుకు రాతపూర్వకంగా నివేదిక అందజేసినట్లు తాసిల్దార్ తెలిపారు.

# సొసైటీ నిర్లక్ష్యం వలన 300 కింటల ధాన్యం కి మోసపోయిన రైతు



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండల్ బడ భీమ్గల్ కి చెందిన ఇద్దరు రైతులు కూన శీను, తేప్ప రాజేష్ కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ నెల్ల రంజిత్ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యమును పక్షపాతంతో కాంటా చేయక ధాన్యం వర్షానికి తడిసేదాక కాంట పెట్టలేదని రైతు ఆవేదన, రైస్ మిల్ కి తరలించక పోవడం బాధాకరమని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు ఎన్నోసార్లు బతిమిలాడిన క్వింటాలకి హమాలి పది రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే కాక అదనముగా 20వేల రూపాయలు అధికారులకి ఇవ్వాల్సి ఉంటదని డబ్బులు డిమాండ్ చేశారు. డబ్బు లేక ఇవ్వలేదని రైస్ మిల్ నుంచి తడిసిన ధాన్యం తీసుకువచ్చి వీడిసి భవనంలో పెట్టడం చాలా బాధాకరమని, నా పరువు తీశాడని మాకు నష్టపరిచారు దీనికి బాధ్యత రంజిత్ అని విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు అదే సమయంలో బడా భీంగల్ లో భూభారతి కార్యక్రమానికి వచ్చిన భీంగల్ తహసిల్దార్ కి నా బాధ చెప్పడంతో ఆయన నాకు భరోసా ఇచ్చారు సొసైటీ అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తానని చెప్పడం జరిగింది. జరిగిన నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారు తెల్పాలి, నేను ఒక పేద రైతుని ఇంత పెద్ద నష్టానికి దీన స్థితిలో ఉన్నాను ఇప్పుడు మళ్ళీ వరి చేయాలంటే డబ్బులు లేక బాకీ తీసుకువచ్చి పరిస్థితి ఉందని ఇదే బాకీ కట్టలేక భాద భరిస్తున్నానని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. భీంగల్ సొసైటీ చైర్మన్ శివ సారీ నరసయ్య గారికి వినిపించిన పరిష్కారం కాలేదని బాధ పడుకుంటా ఆవేదన వ్యక్తం చేశారు నాకు సొసైటీ అధికారులు రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని వేడుకుంటున్నాను.

# ఆ ఇంట్లో ఒకే నెలలో ముగ్గురి మరణం

కష్టాల కన్నీటి సుడిగుండం ఆ కుటుంబం

పిల్లల చదువులకు పెద్ద కష్టం అయిదేళ్ళ పాటు నలుగురు పిల్లల చదువుల బాధ్యతలను తీసుకున్న లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ మానవత్వాన్ని చాటుకున్న పర్వీన్

ఆర్థిక సాయంతో అండగా నిలిచిన స్ఫూర్తి సేవా సమితి





**డోన్ ప్రతినిధి జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా డోన్ పట్టణం కొండపేటలో భర్త, నలుగురు పిల్లలతో జీవించే సాయి కుమారీ జీవితం కన్నీటి సంద్రం. ఇంటికి పెద్ద దిక్కుగా ఉండే అత్త, మామలు, కంటికి రెప్పలా చూసుకునే భర్త కుమ్మరి వినయ్ కుమార్ అనారోగ్యాలతో ఒకే నెలలో మరణించారు. రోజుల వ్యవధిలో ముగ్గురి మరణం ఆ ఇంటిని కన్నీటి సంద్రం చెసింది. కనీసం దిన కర్మలు కూడా చేసుకోలేని ఆ పేద కుటుంబానికి స్ఫూర్తి టీమ్ అండగా నిలిచి దశ దిన కర్మలకు స్ఫూర్తి దాతల సహకారంతో 11000 రూపాయల ఆర్థిక సాయం చెసింది. అదేవిధంగా ఆ నలుగురు చిన్న పిల్లల చదువులకు సాయం చేయాలని స్థానిక లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంని అభ్యర్థించగా లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ పర్వీన్ ఆ నలుగురి పిల్లలను అయిదేళ్ళ పాటు తన స్కూల్లోనే ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా మంచిగా చదివిస్తానని అన్నారు. కష్టాల కడలిలో కొట్టు మిట్టాడుతున్న ఆ పేద కుటుంబానికి అండగా నిలబడిన స్ఫూర్తి టీమ్ కి, పిల్లల చదువులకు నేనున్నాను అంటూ భరోసా కల్పించిన లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంకి సాయి కుమారి కుటుంబం కన్నీటి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ పర్వీన్ , ఎన్టీఆర్ సేవా సమితి ఉపాధ్యక్షుడు సీసంగుంతల రంగారెడ్డి, స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు స్ఫూర్తి మధు, సభ్యులు భాస్కర్, చంద్ర, మోహన్ రెడ్డి, హుమయున్, భాస్కర్ నాయుడు, అంజి యాదవ్, గువ్వల కుంట్ల క్రిష్ణ, ఆటో మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యులర్ విద్యుత్ ఏఈ నియమించాలి



**వెల్దుర్తి / కర్నూలు జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** మండల విద్యుత్ రెగ్యులర్ ఏఈ ని యమించాలని విద్యుత్తు వినియోగదారులు కోరుతున్నారు. ఇన్చార్జి ఏ ఈ ఉండడంతో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. రెగ్యులర్ ఏ ఈ లేకపోవడంతో విధులు నిర్వహించడంలో శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. ప్రతి చిన్న, గాలి వాన మొదలైతే మండలంలో విద్యుత్ కోతలు నిర్వహిస్తున్నట్లు విమర్శలు లేకపోలేదు. ఇన్చార్జి ఏఈ ఉండడంతో కొంతమంది లబ్ధిదారులు చలానాలు కట్టి మీటర్లు ఇవ్వడంలో అలసత్వం వహిస్తున్నారని వాపోతున్నారు. తున్నారు. మా సొంత గృహాలకు ప్రభుత్వ చలానాలు కట్టిన మీటర్ కు దరఖాస్తులు చేసుకున్న కొంతమంది విద్యుత్ అధికారులు కనెక్షన్ ఇవ్వడం లేదని వాపోతున్నారు. రెగ్యులర్ ఏఈ నియమిస్తే ఇలాంటి సమస్యలు వెల్దుర్తి పట్టణానికి మరియు మండలానికి ఉండవని వినియోగదారులు తెలుపుతున్నారు.

# ఆర్థిక ఇబ్బందుల వల్ల టీడీపీ కార్యకర్త మృతి



**వెల్దుర్తి జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణం నందు 15 వార్డు లో బుధవారం టిడిపి కార్యకర్త సంజీవులు ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. భార్య, కొడుకు కూతుర్ని చూసేందుకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. కొన్ని ఆర్థిక ఇబ్బందులు వలన కుటుంబ పోషణ చేయలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ యజమాని మృతి చెందడంతో కుటుంబం కోలుకోలేకపోతుందని తెలుపుతున్నారు. ఇతనికి సంతానం భార్య కొడుకు కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

# మెటల్ రోడ్డుకు మోక్షం ఎప్పుడు .. ?

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు..

పట్టించుకోని పాలకులు .. అధికారులు





**కర్నూలు రూరల్ జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** కల్లూరు మండల పరిధిలోని ఎర్రకత్వ గ్రామ రహదారి అగమ్య గోచరంగా ఉన్నట్లు ప్రయాణికులు తెలుపుతున్నారు. మెటల్ రోడ్డు నందు వాహనాలు తిరిగి ఎందుకు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ గ్రామ రహదారికి మోక్షం ఎప్పుడు అని ప్రశ్నార్థకం వెలువెత్తుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాల నుండి మెటల్ రోడ్డుపై తిరిగేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు ద్విచక్ర వాహనదారులు పాదాచారులు తెలుపుతున్నారు. గ్రామం నుండి ఇతర గ్రామాలకు వెళ్లేందుకు ఎన్నో ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం నిమ్ముకునేది ఎక్కినట్లుగా వ్యవహరిస్తున్నట్లు పాదాచార్యులు తెలుపుతున్నారు. ద్విచక్ర వాహనదారులు మెటల్ రోడ్డుపై తిరుగుతూ ఇబ్బందులు పడడమే కాకుండా గాయాల పాలైనట్లు సమాచారం. గ్రామానికి చెందిన సర్పంచ్ ప్రత్యేకమైన చర్య తీసుకుని స్థానిక ఎమ్మెల్యే గౌరీ చరిత దృష్టిలో ఉంచి కలెక్టర్ ద్వారా మెటల్ రోడ్డును తారు రోడ్డు వేయించే దిశగా కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఉమ్మడి కూటమితోనే సుపరిపాలన.. నాకల్లు బాబ్జి







**వెల్దుర్తి / కర్నూలు జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో బుధవారం పాత బస్టాండ్ నందు కర్నూలు జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ కోర్డినేటర్ మెంబర్ నాయకల్లు బాబ్జి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వెల్దుర్తి పాత బస్టాండ్ సెంటర్ లో "వైసీపీ పాలన విరగడై, సుపరిపాలన మొదలై ఏడాది"అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఓటమితో రాష్ట్రానికి పీడ విరగడైందని అన్నారు. ఉమ్మడి ప్రభుత్వం వచ్చి ఏడాది అయిన సందర్భంగా పాత బస్టాండ్ నందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. బాణాలు పేల్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పయనంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు గోవర్ధనగిరి రవి,రత్నపల్లి రమణ, మల్లేపల్లి రాజు, సురేంద్ర,నేశా బ్రహ్మయ్య, ఉపేంద్ర, బోయనపల్లి హరి,మధు, ఘనీ,వెల్దుర్తి జాకీర్ బాషా, సత్యారాజ్,సంజీవ్, గిరి, సుంకన్న, ఆనంద్, రాజు, రమేష్, సురేష్ లు పాల్గొని విజయవంతం చేశారు.

# సిసిఆర్సి కార్డులను కౌలు రైతులకు పంపిణీ చేయండి






నిత్యవసర సరుకులు చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేయండి

65 సం.లు పైబడిన వారి ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు పంపిణీ

పిజిఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించండి

నీటి పన్ను వసూలుకు చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల కలెక్టరేట్ జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలోని అర్హులైన కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ప్రభుత్వ చౌక దుకాణాల నిత్యవసర సరుకుల పంపిణీ, పబ్లిక్ పర్సెప్షన్ (ప్రజా అభిప్రాయం), సిసిఆర్సి కార్డులు, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై తహశీల్దార్లు, ఆర్డిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ ఏఓ రవికుమార్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో అర్హులైన కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులను పంపిణీ చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. సిసిఆర్సి కార్డుల పంపిణీకి సంబంధించి ఇప్పటి వరకు కేవలం 1606 సిసిఆర్సి కార్డులను మాత్రమే పంపిణీ చేశారన్నారు. పగిద్యాల, పాణ్యం మండలాల్లో తక్కువ శాతం పంపిణీ చేయడం జరిగిందని... ప్రభుత్వం నిర్దేశించిన 30 వేల సిసిఆర్సి కార్డుల లక్ష్యాన్ని జూన్, జూలై మాసపు చివరిలోగా పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల నుండి ప్రభుత్వ చౌక దుకాణల నుండే నిత్యవసర సరుకుల పంపిణీని తాసిల్దార్ లు పరిశీలించాలన్నారు. ప్రభుత్వ చౌక దుకాణల డీలర్లు ప్రతి ఎఫ్పి షాపు వద్ద దుకాణం నెంబరు, సమయ వేళలు పేర్కొంటూ ఉన్న బోర్డులను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా సరకుల నిల్వల వివరాలతో పాటు సరకుల వివరాలను కూడా బోర్డులో వ్రాసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ చౌక దుకాణలను పరిశుభ్రంగా ఉంచుకునేలా తహశీల్దార్లను డీలర్లతో సమావేశం నిర్వహించుకొని వారికి అవగాహన కల్పించాలన్నారు. ఉ.8 గంటల నుండి మ.12 గంటల వరకు సా.4 గం.ల నుండి 8 గం.ల వరకు రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడంతోపాటు మ.12 నుండి సా.4 గం.ల వరకు 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటింటికి వెళ్లి నిత్యవసర వస్తువులు డీలర్లు పంపిణీ చేసేలా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. పబ్లిక్ పర్సెప్షన్ (ప్రజాభిప్రాయం)కు సంబంధించి ప్రభుత్వ పథకాల పట్ల ప్రజాభిప్రాయాలను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. దీపం పథకం క్రింద లబ్ధిదారులకు అందజేసే ఉచిత గ్యాస్ సిలిండర్లకు రసీదులో ఉన్న ధర కంటే ఎక్కువ ధరను గ్యాస్ డెలివరీ బాయ్స్ తీసుకోవడం జరుగుతుందని వాటి వల్ల ప్రజల నుండి మిశ్రమ స్పందన వస్తుందని ఆ అందుకు అధిక ధరలు వసూలు చేయకుండా ఉండేలా వాటిపై దృష్టి సారించాలని సంబంధిత గ్యాస్ డెలివరీ ఏజెన్సీలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని తహశీల్దార్లు, ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో పరిష్కరించడంతో పాటు రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సరైన ఎండార్స్మెంట్ ఇచ్చేలా చూడాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న ఆడిట్ కేసులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నీటి పన్ను వసూలుకు సంబంధించి రైతుల వివరాలను అప్డేట్ చేయడం జరిగిందని, రైతులు నీటి పన్నులు చెల్లించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. సదరు నగదు ద్వారానే కెనాల్స్ నిర్వహణ పనులు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు.

# నంద్యాల జిల్లాలో ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం






**నంద్యాల ప్రతినిధి జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (APCNF) ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో మూడు రోజుల జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమం జూన్ 4 నుండి 6 వరకు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని DPMU,APCNF ఆధ్వర్యంలో శిక్షణలో రాష్ట్ర స్థాయి శిక్షకులు, జిల్లా స్థాయి శిక్షకులు, మరియు %DPMU% సిబ్బంది పాల్గొన్నారు. మొదటి రోజు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ గారు మాట్లాడుతూ, "ప్రతి గ్రామ రైతు %PMDS% పంటను అవలంబించి, A-గ్రేడ్ మరియు ATM మోడల్స్ అమలు చేయాలి. దీని ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయి. డివిజన్ స్థాయిలో నిర్వహించే శిక్షణల సమయంలో ప్రకృతి వ్యవసాయ మోడల్స్‌పై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించాలి" అన్నారు. జిల్లా ఉద్యానవన అధికారి నాగరాజ్ గారు మాట్లాడుతూ, "ఉద్యాన పంటలలోనూ %ళావీణా% పద్ధతులు అమలు చేయడం ద్వారా రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మరింతగా ఆకర్షించవచ్చు. ఇది జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది" అన్నారు, %DDA% చెన్నయ్య గారు ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ విస్తరణ కోసం వ్యవసాయ మరియు అనుబంధ శాఖలన్నీ కలసి ఒక టీమ్ వర్క్ గా పనిచేయాలని పిలుపునిచ్చింది. ఈ శిక్షణ ద్వారా శిక్షకులుగా తయారవుతున్న సిబ్బందికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నారు. తదుపరి కార్యక్రమంగా, జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల (RSKs) సిబ్బందికి జూన్ 12, 13, 14 మరియు 19, 20, 21 తేదీలలో రెండు విడతలుగా డివిజన్ స్థాయి శిక్షణలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ సందర్భంగా గౌరవనీయులు EVC విజయ్ కుమార్ , స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రాజశేఖర్ గారు, వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ డైరెక్టర్లు డిల్లీ రావు , శ్రీనివాసులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. వారు ప్రకృతి వ్యవసాయ విధానాలు, ATM & A-గ్రేడ్ మోడల్స్, PMDS & RDS, 365 రోజులు పంట కవరేజీ, జీవామృతం తయారీ వంటి కీలక అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో APCNF జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నరేంద్ర రెడ్డి , అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ అబ్దుల్ సలాం , కన్సల్టెంట్ రాజేశ్వర్ గారు, ADA శ్రీమతి సరళమ్మ గ, AO లు, NFAs, జిల్లా స్థాయి శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# శిరివెళ్ల మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ










65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగుల కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**శిరివెళ్ల/నంద్యాల, జూన్ 04 (అఖండ భూమి న్యూస్):** 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రభుత్వ చౌక దుకాణ డీలర్లను ఆదేశించారు. బుధవారం శిరివెళ్ల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ చౌక దుకాణం, తాసిల్దార్ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిరివెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేస్తూ స్టాక్ మేరకు నిల్వలను పరిశీలిస్తూ ఇప్పుడు వరకు ఎంత పంపిణీ చేశారు? ఇంకా పంపిణీ చేయాల్సిన సరకు వివరాలను స్టాక్ రిజిస్టర్ లో పరిశీలించారు. ప్రతి ప్రభుత్వ చౌక దుకాణం వద్ద సమయ వేళలు పేర్కొంటూ అందరికీ కనపడేలా బోర్డులను ప్రదర్శించాలన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటింటికి వెళ్లి నిత్యావసర వస్తువులు పంపిణీ చేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీలర్లను కలెక్టర్ ఆదేశించారు. కార్డుదారులకు నిత్యావసర వస్తువులను పారదర్శకంగా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. తొలుత కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేస్తూ కాలం చెల్లిన మందులను పంపిణీ చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. నెలలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరా తీశారు. వార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రతతా చర్యలు పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. డాక్టర్లు సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో వుండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కార చర్యలు తీసుకోవాల్సిందిగా తాసిల్దారును కలెక్టర్ ఆదేశించారు. మార్గమధ్యంలో గ్యాస్ డెలివరీ చేసే బాయ్ నుండి బిల్లులను పరిశీలిస్తూ గ్యాస్ ధర కంటే అధికంగా వసూలు చేయడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ మరోసారి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. రేషన్ దుకాణాలు, గ్యాస్ ఏజెన్సీలను తాసిల్దారులు తనిఖీలు చేస్తూ ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.





# శ్రీలక్ష్మి భూదేవి చెన్నకేశవ స్వామి కళ్యాణం

**వెల్దుర్తి జూన్ 04 (అఖండ భూమి) :** మండల పరిధిలోని ఎస్ పేరామల గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి భూదేవి, చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం శనివారం పగలు 12 గంటల ఐదు నిమిషములకు జరుగుతున్నట్లు గ్రామ పెద్దలు విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తారీకు శుక్రవారం నుండి 7వ తారీకు శనివారం వరకు స్వామివార్ల మహోత్సవాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ కళ్యాణోత్సవం వేద పండితులచే నిర్వహించబడుతున్నట్లు గ్రామ ప్రజలు భక్తులు తెలిపారు. కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నము అన్నదానం దాతలు కీర్తిశేషులు బొంతల లక్ష్మిరెడ్డి శ్రీమతి బొంతల లక్ష్మీ దేవమ్మ గార్ల కుమారులు బొంతల రామకృష్ణారెడ్డి ధర్మపత్ని శ్రీ మతి రమణమ్మ మరియు వారి కుటుంబ సభ్యులు ద్వారా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కళ్యాణోత్సవానికి అందరూ ఆహ్వానితులే అని తెలిపారు. భక్తాదులందరూ పాల్గొని స్వామివారి కళ్యాణోత్సవాన్ని దిగ్విజయం చేయాలని గ్రామ ప్రజలు కోరారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559